సాక్షి 24|7

సూర్యాపేట

సోమవారం 21-8-2017

మినీ FOCUS - వివరాలు 11లో



ఆలయంలో పూజలు చేస్తున్న గట్టు శ్రీకాంత్‌రెడ్డి

ఆలయాలను అభివృద్ధి చేయాలి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు

రాష్ట్రంలోని ప్రాచీన గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్‌లో ఆదివారం జరిగిన ముత్యాలమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు. పోచమ్మ చెరువు వద్ద గల పెద్ద ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. - హుజూర్‌నగర్ - 3లో

భూ పంపిణీ ఏదీ?

- భూ కొనుగోలుకు అధికారుల ప్రయత్నాలు
- అమ్మేందుకు ముందుకు రాని యజమానులు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

ఇప్పటి వరకు 46మంది దళితులకే పట్టాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితులకు మూడెకరాల భూ పంపిణీ పథకం నీరుగారుతోంది. పథకం అమలుపై సర్కారు, జిల్లా అధికారులు దృష్టి సారించినా ఫలితం ఉండడం లేదు. భూములు కొనుగోలు చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వం బడ్జెట్ కూడా కేటాయించినా ల్యాండ్ అమ్మడానికి యజమానులు ముందుకు రావడం లేదు. 2014లో ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 46 మందికి మాత్రమే లబ్ధి చేకూరిందంటే దీని అమలు తీరు ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.



భూమి పట్టా పంపిణీ చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి (ఫైల్)

దురాజ్‌పల్లి(సూర్యాపేట) :


భూమి లేని దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేస్తామన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. భూముల పంపిణీకి సర్కారు సిద్ధంగా ఉన్నా ల్యాండ్ దొరకని పరిస్థితి నెల కొంది. అధికారం లోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని ఎన్నికల ముందు కేసీఆర్ ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక 2014 ఆగస్టు 15న ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. మూడేళ్ల నుంచి ఈ పథకంనామ మాత్రంగా కొనసాగుతోంది. ప్రభుత్వ భూములు సాగుకు అనుకూలంగా ఉన్న చోట దళితులకు పంపిణీ చేయాలని చూసినా ఫలితం లేకుండాపోయింది. అయితే అవసరం ఉన్న చోట అవసరం మేరకు భూమి కొనుగోలు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. భూమి కొనుగోలుకు ఇప్పటికే పలు మార్లు ప్రకటనలు జారీ చేసినా అమ్మడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. కొంత మేర భూమి కొనుగోలు చేసి పంపిణీ చేసినా అది సాగుకు అనుకూలంగా లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో దళితుల భూ పంపిణీ కార్యక్రమం నీరుగారిపోతోందని అంటున్నారు.

భూములు దొరకడం లేదనే..

భూములు దొరక్క పోవడంతో ఈ

- మిగతా 2లో

జిల్లాలో భూ పంపిణీ వివరాలు



సేవలో అ'విశ్రాంత'ం



- శేష జీవితంలో నిరంతర సేవా కార్యక్రమాలు
- ఆదర్శంగా నిలుస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు
- నేడు వయో వృద్ధుల దినోత్సవం

ఆరు పదుల వయసు దాటినా అలుపెరగని జీవితం గడుపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి రిటైర్డ్ అయినా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. విశ్రాంతి వయసుకే కానీ మనసుకు కాదని నిరూపిస్తున్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సీనియర్ సిటిజన్స్. సోమవారం వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలపై 'సాక్షి' ప్రత్యేక కథనాలు. - వివరాలు 8,9లో



బోనమెత్తిన భానుపురి

బోనాల ప్రదర్శనలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో పల్లెల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడింది. శ్రావణమాసం చివరి వారం కావడంతో జిల్లాలోని వివిధ మండలాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

- మరికొన్ని ఫొటోలు 16లో

గురుకులాలకే సర్వేల్ స్ఫూర్తి

- విద్యావ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎందే
- ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి
- సర్వేల్ గురుకుల పాఠశాలలో భవన నిర్మాణాలు, మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన

- 10లో

సర్వేల్ గురుకుల పాఠశాల దేశంలోని గురుకులాల వ్యవస్థకే స్ఫూర్తిగా నిలిచిందని ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. సర్వేల్ గురుకుల పాఠశాలలో రూ.18.61 కోట్లతో చేపట్టిన భవన నిర్మాణాలు, మౌలిక వసతుల పనులకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గాదరి కిశోర్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందన్నారు.

- సంస్థాన్‌నారాయణపురం (మునుగోడు)



మాట్లాడుతున్న కడియం శ్రీహరి, చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్

'ఆర్పీ' నిందితుల అరెస్ట్..!

- ఐదుగురిని రిమాండ్ చేసిన ఖాకీలు..

- వివరాలు మెయిన్‌లో

సాక్షి ఎఫెక్ట్..

బ్యాంకు ఖాతాల్లోకే..

ఉపాధి కూలీల డబ్బు
- వచ్చే ఏడాది జనవరి నుంచి అమలుకు సన్నాహాలు
- ఈ నెల 25నుంచి గ్రామస్థాయిలో సభల నిర్వహణ
- బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

హుజూర్‌నగర్ :

గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలను నివారించడమే ధ్యేయంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఉపాధి పనుల నిర్వహణ, కూలీల నగదు చెల్లింపుల విషయంలో అవినీతికి అవకాశంలేకుండా పారదర్శకతతో పథకాన్ని నిర్వహించేందుకు అనేక నూతన పద్ధతులను ప్రవేశ పెట్టిన ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. పనికి హాజరైన కూలీలకు చెల్లించే నగదును ఇక నుంచి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని నిర్ణయించి సంబంధిత ప్రక్రియను పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీలకు పోస్టాఫీస్, బ్యాంకుల ద్వారా కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు. ఈ డబ్బులు చెల్లించడంలో తరుచు జాప్యం కలుగుతోంది. ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ– మస్టర్లు రాసినా, పోస్టాఫీసుల ద్వారా డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ ఇంకా జాప్యం జరుగుతుండడంతో సకాలంలో అందుకోలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో ఈజీఎస్ ఉద్యోగుల చేతివాటం, నిర్లక్ష్యం ,పర్యవేక్షణ లోపంతో కూలీలకు నెలల తరబడిగా కూలీ డబ్బులు అందని పరిస్థితులు సాధారణంగా మారాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వచ్చే ఏడాది జనవరి నుంచి నెలవారీగా డబ్బులను బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా పథకంలో పని చేస్తున్న ప్రతి కూలీకి బ్యాంక్ ఖాతాలు తెరవనుంది. మండల,గ్రామస్థాయి అధికారులకు బ్యాంకు ఖాతాలు తెరిపించడంపై ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్‌ఫొటో)

జిల్లాలోని 23 మండలాల పరిధిలో 2,72,211 మంది జాబ్ కార్డులు కలిగి ఉండగా, ఇందులో 2,59,292 మంది కూలీ పనులకు హాజరవుతున్నారు. కూలీలలో కొందరికి మాత్రమే బ్యాంక్ ఖాతాలు ఉండగా మరికొందరికి లేవు. ఇలా ఖాతాలు లేని వారినందరినీ గుర్తించి ఈ ఏడాది చివరి నాటికి బ్యాంకు ఖాతాలు ప్రారంభించనున్నారు. ఉపాధి హామీ కూలీలకు బ్యాంకుఖాతాలు తెరిపించేందుకు ఈనెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 10 వరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి స్పెషల్‌డ్రైవ్ చేపట్టనున్నారు. ఇప్పటికే మండల స్థాయి కార్యాలయాలకు దీనికి సంబంధించిన ఉత్తర్వులు, షెడ్యూళ్లు అందినట్లు తెలిసింది. దీంతో ఈ నెల 25 నుంచి గ్రామస్థాయిలో సభలు నిర్వహించి బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న వారి ఖాతా నంబర్లు సేకరించడం, కొత్త వారికి ఖాతాలు తెరిపించేలా ప్రోత్సహిస్తారు. ఈ ఖాతాల సేకరణపై ఇప్పటికే ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఎంపీడీఓల వరకు అవగాహన కల్పించారు. అయితే బ్యాంకు ఖాతాల్లో కూలీడబ్బులు జమచేయడంవల్ల సదరు నగదును తీసుకునేందుకు కూలీలు ఇతర గ్రామాలు, పట్టణాలలోని బ్యాంకులకు ప్రతిసారి వెళ్లాల్సి ఉండటంతో ఇబ్బంది పడే అవకాశం ఉందని వాపోతున్నారు. అన్ని గ్రామాల్లో బ్యాంకులు లేనందున నగదు కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుం దని మరికొందరు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

మునగాల (కోదాడ) / కోదాడఅర్బన్ : జాతీయ రహదారిపై కారు బోల్తా పడడంతో ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని ఆకుపాముల శివారులో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఆదివారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ముందు టైర్ పంచర్ అయ్యింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సుమన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కోదాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మునగాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే సౌకర్యం కల్పించాలని వినతి

సూర్యాపేట : జిల్లాకు రైల్వే సౌకర్యం కల్పించాలని కేంద్ర టెక్స్‌టైల్స్‌బోర్డ్, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మాజీ సభ్యుడు యలగందుల రాము.. కేంద్ర రైల్వేశాఖ మంత్రి సురేష్‌ప్రభుని ఆదివారం ఢిల్లీలో కలసి వినతి పత్రం అందజేశారు. సూర్యాపేట నుంచి నల్లగొండ, ఖమ్మం, వరంగల్‌కు మూడు కొత్త రైల్వేలైన్ల సర్వేకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో జెడ్‌ఆర్‌యూసీసీ మెంబర్ అన్నవజ్జుల సూర్యప్రకాశ్ ఉన్నారు.

రేషన్ కార్డులు పంపిణీ చేయాలి

నాగారం(తుంగతుర్తి) : రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయాలని టీఎంపీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేపాక రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా ప్రజలకు నేటికీ రేషన్ కార్డులు పంపిణీ చేయలేదన్నారు. రేషన్‌సరుకుల తీసుకోవడానికి రేషన్ కార్డులేకపోవడంతో ప్రజలు పాత కార్డులనే తీసుకెళుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నూతన రేషన్ కార్డులను జారీ చేయాలని కోరారు. ఆయనతో పాటు టీఎంపీఎస్ నాయకులు మల్లేపాక లక్ష్మయ్య, కుంటపల్లి సుధాకర్, నరాల నాగయ్య, మల్లేపాక వెంకన్న తదితరులు ఉన్నారు.

బాలికల సంఖ్య పెంపునకు కృషి చేయాలి

మునుగోడు : ప్రతి వైద్యుడు రోజురోజుకు తగుతున్న బాలికల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సుశృత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టి.హనుమంతరావు కోరారు. ఆదివారం మునుగోడులో నిర్వహించిన ఆ సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ప్రభుత్వం ప్రతి వైద్యుడికి శిక్షణ అందిస్తుందని, ఆ శిక్షణకు ప్రతిఒక్కరూ వెళ్లి వారు ఇచ్చే గుర్తింపు పత్రం పొందాలన్నారు. ప్రభుత్వం ఆర్ఎంపీలకు గుర్తింపు కార్డులు అందించాలని, అదే విధంగా 50 ఏళ్లు పైబడినవారికి రూ.3 వేలు అందించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న హెల్త్ కార్డులు, డబ్బుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ సన్‌రైజ్ ఆస్పత్రి యాజమాని సుధీర్ మాట్లాడుతూ గ్రామీణులకు తన ఆస్పత్రిలో అతితక్కువ డబ్బులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డీఎస్ఎన్ చారి, శ్రీనివాసరాజు, యాదగిరి, ఆనగంటి చంద్రశేఖర్, కె యాదగిరి, పగిడిమర్రి శంకర్, భిక్షపతి పాల్గొన్నారు.

'యాదాద్రి' అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి హర్షణీయం


పనుల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీలు

యాదగిరికొండ (ఆలేరు) : యాదాద్రి దేవస్థానం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి హర్షణీయమని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్సీ పాటూరి సుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన ఆదివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనారసింహస్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. యాదాద్రి పుణ్యక్షేత్రం తెలంగాణకే తలమానికం కాబోతుందన్నారు. రాబోయేకాలంలో అంతర్జాతీయస్థాయికి వెళ్తుందని జోస్యం చెప్పారు. యాదాద్రిని ఈ స్థాయికి తీసుకువెళ్తున్న సీఎం కేసీఆర్ కృషి హర్షణీయమన్నారు. గత ప్రభుత్వాలు చేయని పనిని కేసీఆర్ చేస్తుండడం ఆనందించాల్సిన విషయమన్నారు. పనులు పూర్తయితే యాదాద్రిని రెండు కళ్లతో చూడలేమని ఆయన పేర్కొన్నారు. సుమారు రూ.2,000 వేల కోట్లతో చేపడుతున్న ఈ దైవ కార్యంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పార్టీలకతీతంగా ఈ పనులను చూడాలన్నారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, గుండ్లపల్లి నర్సింహగౌడ్, వడ్లోజు వెంకటేశ్ ఉన్నారు.

డీఎస్సీని వెంటనే నిర్వహించాలి

మిర్యాలగూడ అర్బన్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా నేటికీ డీఎస్సీని నిర్వహించలేదని, వెంటనే డీఎస్సీని నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగానాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా ప్రభుత్వం ప్రకటనలతోనే కాలయాపన చేస్తుందని విమర్శించారు.

'యాదాద్రి'లో ఎమ్మెల్సీల పూజలు



రాజగోపాల్‌రెడ్డికి ప్రసాదం అందజేస్తున్న ఆలయ అధికారి రఘు, ఆలయంలో ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఎమ్మెల్సీలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి వేర్వేరుగా కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లందిగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, ఏఈఓ దోర్బల భాస్కర శర్మ, అర్చకులు చింతపట్ల రంగాచార్యులు, మోహనాచార్యులు, గట్టు యాదగిరి స్వామి, మంగళగిరి నరసింహమూర్తి, ఆలయ అధికారులు రఘు, సింహాచార్యులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

నల్లగొండ టూటౌన్ :


మాట్లాడుతున్న కె. రాములు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములు కోరారు. ఆదివారం పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో దళిత సంఘాల నాయకులు ఆదివారం కె.రాములుకు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దళితుల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దళితులు అందరు కలిసి కట్టుగా ఉండి జిల్లా స్థాయిలో ఉండే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రాములును పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి, దళిత సంఘాల నాయకులు బాకి పాపయ్య, పోతెపాక సాంబయ్య, చింత ముత్యాల్‌రావు, తీగల రత్నం మాదిగ, బకరం వెంకన్న, గోలి ఏడుకొండల్, గోలి ప్రభాకర్, శంకర్, గుండ్లపల్లి బంగారయ్య, శంకర్, నరేందర్, జగ్జీవన్ పాల్గొన్నారు.

ఘన స్వాగతం ..

జిల్లా కేంద్రానికి వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె. రాములకు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఘన స్వాగతం పలికారు. నల్లగొండ ఆర్డీఓ వెంకటాచారి, డీఎస్పీ సుధాకర్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం దళితులకు అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో రాములు సమీక్షించారు.

భూ పంపిణీ ఏదీ?

మొదటి పేజీ తరువాయి

పథకం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. ప్రభుత్వం ఎకరాకు రూ. 2 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు వెచ్చించి భూములను కొనుగోలు చేయడానికి సిద్ధపడింది. కానీ ఈ ధరలకు పంట భూములను అమ్ముకోవడానికి ప్రజలు సిద్ధంగాలేరు. సూర్యాపేట జిల్లాలో మూడు సంవత్సరాల కాలంలో 46 మంది లబ్ధిదారులకు 128.35 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. పథకం ప్రారంభమైన 2014–15 సంవత్సరంలో సూర్యాపేట జిల్లాలో 40.97 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. 2016–17 ఆర్థిక సంవత్సరంలో భూమి కొనుగోలు కానీ, పంపకం కానీ చేయలేక పోయారు. నూతన జిల్లాలు ఏర్పడ్డాక 2017–18 సంవత్సరానికి జిల్లాలో 441 ఎకరాల భూమి కొనుగోలు చేయడానికి 30 కోట్ల 87 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. ఇప్పటి వరకు 87.38 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 35 మంది లబ్ధిదారులకు అందించారు.

గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

- రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి


రైతు సదస్సులో మాట్లాడుతున్న రిటైర్డ్ ఇంజనీర్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

మోతె (కోదాడ) :

అడుగంటిపోతున్న భూగర్భ జలాలు అభివృద్ధి చెందేందుకు రైతులు తమ భూముల్లో నీటి గుంతలు ఏర్పాటు చేసుకోవాలని రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరెడ్డి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నామవరం గ్రామంలో ఆదివారం గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో నీటి కందకాలు తవ్వుకుంటే వర్షపు నీరు ఇంకి భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రైతులు రూ.లక్షలు ఖర్చు చేసి బోర్లు వేయించడం మానుకుని.. ఉపాధి హామీ పథకంలో కందకాలు తీసుకోవాలన్నారు. తోటలు ఉన్న రైతులు తోటల్లో వర్షపు నీరు ఇంకేందుకు విధిగా కందకాలు తవ్వించుకోవాలని, భూగర్భ జలాల అభివృద్ధికి చేను కింద చెర్వులా కందకాలు తీసుకోవాలని సూచించారు. ఎకరం భూమిలో ఒక గుంటలో కందకం తీయడంతో 28 లక్షల లీటర్ల వర్షపు నీటిని పొదుపు చేసుకోవచ్చన్నారు. నిర్మించిన ప్రాజెక్టు ద్వారా ఎకరా భూమిలోకి నీరు సరఫరా చేయాలంటే.. సుమారుగా రూ.2 నుంచి రూ.3 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో సుంకర నర్సయ్య, డాక్టర్ దామోదర్‌దేవ్, డాక్టర్ రమణానాయక్, సర్పంచ్ సరసాని సుగుణమ్మదామోదర్‌రెడ్డి, దైద లింగయ్య, సురేందర్‌రెడ్డి, తండు మల్సూర్, రైతులు బత్తిని మధు, యలయ్య, పుట్ట వీరాస్వామి, కీసర సత్యనారాయణరెడ్డి, బైరి వెంకన్న, మండవ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక రంగంలో మార్పు తెచ్చిన ఘనత రాజీవ్‌దే

ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి

భువనగిరి : దేశంలోని సాంకేతిక రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు, పేదలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగాలు చేసిందన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ సజీవంగా ఉంటుందన్నారు. భువనగిరిలో అనువైన స్థలం దొరికితే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మొక్కలు నాటారు. అలాగే తమ పెళ్లిరోజును పురస్కరించుకుని సతీమణి లక్ష్మితో కలిసి కేక్ కట్ చేశారు. అంతకుముందు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ యాట భారతమ్మ, తాడెం లావణ్య రాజశేఖర్, నాయకులు బెండె లాల్‌రాజ్, ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, పుట్ట గిరీష్, యాట నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

సీసీ కెమెరాల ద్వారా నిందితుల గుర్తింపు


నగదు అందజేస్తున్న పోలీసులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన రిటైర్ట్ పోస్టుమెన్ ఇన్నారెడ్డి తన పర్సును మండల కేంద్రంలో ఈనెల 4న పోగొట్టుకున్నాడు. అదే రోజున మండలానికి చెందిన ఓ వ్యక్తికి పర్సు దొరకడంతో బాధితుడు ఇన్నారెడ్డికి అందజేశారు. వెంటనే బాధితుడు పర్సులో ఎటిఎమ్, రూ.4లక్షల చెక్కు ఉన్నాయని, కానీ అందులో రూ.2 వేలు మాత్రమే ఉన్నాయని, మిగితా రూ.22 వేలు లేవని చె ప్పాడు. వెంటనే బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వగా, మండలంలోని సీసీ పుటేజీ ఆధారంగా గ్యాస్‌లు పంపిణీ చేసే వ్యక్తులకు దొరికినట్టు నిర్ధారణ అయ్యింది. పోలీసులు ఆ వ్యక్తుల నుంచి బాధితుడికి రూ.22 వేలను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేశారు.

వృద్ధురాలి ఆత్మహత్య

గుర్రంపోడు (నాగార్జునసాగర్) : ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని పల్లిపహాడ్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జింకల నర్సమ్మ (60) ఆదివారం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో పురుగుల మందు సేవించగా ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందింది. నాలుగు రోజుల క్రితం వనభోజనాలకు కుమారులతో కలిసి వెళ్లగా, ఇద్దరు కుమారులు తనను భోజనం చేమయని అడగలేదని మనస్తాపానికి గురైంది. అప్పటి నుంచి అన్నం సరిగా తినకుండా ఉంటోంది. దీంతో ఆత్మహత్యకు పాల్పడిందని, కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

విద్యార్థిగా కలెక్టర్ సురేంద్రమోహన్

సంస్థాన్ నారాయణపురం (మునుగోడు) : కలెక్టర్‌గా ఉంటూ.. తాను చదువుకున్న పాఠశాలకు వెళ్లేసరికి విద్యార్థి దశ జ్ఞాపకాలు గుర్తుకొచ్చి.. విద్యార్థిగా మారిపోయిన ఘటన ఆదివారం సర్వేల్ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సురేంద్రమోహన్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 1985లో పదో తరగతి పూర్తి చేసుకున్నారు. కలెక్టర్‌గా ఆదివారం పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థిగా పాల్గొనడానికి సర్వేల్‌కు వచ్చాడు. తాను విద్యను అభ్యసించిన తరగతి గదులను తిరిగి చూశాడు. తన బ్యాచ్‌మెట్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ రవీందర్ ముగ్గురూ కలిసి తాము కూర్చున్న బెంచీల్లో కూర్చొని కొంత సమయం గడిపారు. అదే బెంచీపై కూర్చొని ఆనాడు ఏ ఉపాధ్యాయుడు ఎలా చెప్పేవారని.. నాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను, స్నేహితులను గుర్తు చేసుకున్నారు. కలెక్టర్, మేనేజర్, అధికారులన్న విషయం మరిచిపోయి విద్యార్థులుగా మారిపోయారు. తర్వాత తమ వసతిగృహాలను, అప్పటి ఉపాధ్యాయుల గదులు, డైనింగ్‌హాల్ తదితర గదులను, పాత పాఠశాలను అంతా తిరిగి మైమరచిపోయారు. తమ జ్ఞాపకాలను ఫొటోలు తీసుకుని సెల్‌ఫోన్‌లో బంధించుకున్నారు. కొంతమంది విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఎక్కడెక్కడ నుంచి వచ్చారు.. ఎలా చదువుకుంటున్నారు వంటి అంశాలు ఆరా తీస్తూ నాటి పరిస్థితులు, నేటి పరిస్థితులకు పోల్చుకుంటూ నెమరువేసుకున్నారు.

ప్రజలంతా సుభిక్షంగా జీవించాలి

- ముత్యాలమ్మకు పూజలు చేసిన ఉత్తమ్


పూజలు చేస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా జీవించాలని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతరలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రజల ఆరాధ్యదైవంగా పూజలందుకుంటున్న ముత్యాలమ్మ వారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రాజెక్టులు నిండి వ్యవసాయానికి నీరందేలా చూడాలని అమ్మ వారిని కోరుకుని పూజలు చేశామన్నారు. పట్టణంలోని ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి గతంలోనే తాను ప్రత్యేక కృషి చేశానని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఆలయ అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసి ప్రజలకు మరింతగా సేవలందించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల అమర్‌నాథరెడ్డి, నాయకులు భాస్కరుని రామారావు, గంగసాని యల్లారెడ్డి, మల్లయ్యయాదవ్, సైదా, శివరాంయాదవ్, ముక్కంటి, బాబూరావు, యోహాన్ పాల్గొన్నారు.

గ్రామదేవతల ఆలయాలను అభివృద్ధి చేయాలి


అమ్మవారి దర్శనానికి తరలివస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణలోని ప్రాచీన గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.హుజూర్‌నగర్ పట్టణంలో ఆదివారం జరిగిన ముత్యాలమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు. స్థానిక పోచమ్మ చెరువు వద్ద గల పెద్ద ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం పలు పండుగలు, ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న తరుణంలో గ్రామీణ ప్రాంత ప్రజల ఆరాధ్యదైవాలుగా పూజలందుకుంటున్న గుడులకు కూడా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి సూర్యాపేట జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి జి.జగదీశ్‌రెడ్డి చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కోడిమల్లయ్య యాదవ్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కస్తాల ముత్తయ్య, యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పిల్లి మరియదాసు, నాయకులు దాసరి రాములు, పిల్లి మల్లయ్య, కటారి శ్రీను, పెద్ది శివ, ముసంగి శ్రీను, కుంభం శివ తదితరులు పాల్గొన్నారు.

నెమలి హతం

- ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

కొండమల్లేపల్లి (దేవరకొండ) : ఓ వ్యక్తి చేతిలో జాతీయ పక్షి నెమలి హతమైన ఘటన ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లికి చెందిన బిజిలి చంద్రయ్య అనే వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున మండల పరిధిలోని గాజీనగర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న జాతీయ పక్షి నెమలిని వేటాడి హతమార్చాడు. హతమార్చిన నెమలిని గుర్తుపట్టకుండా ఉండేందుకు కాల్చాడు. అయితే విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు చంద్రయ్యను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరాన్ని అంగికరించాడు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో నెమలి కళేబరాన్ని, చంద్రయ్యను సీఐ శివరాంరెడ్డి సమక్షంలో అటవీశాఖ అధికారి శివకుమార్‌కు అప్పగించారు. సీఐ వెంట ఎస్ఐ శంకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

సమాజంలోని పరిణామాలపై దృష్టి సారించాలి

- ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గోరేటి వెంకన్న, కట్టా శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ :

సమాజంలో వస్తున్న మార్పులు, చేర్పులతో పాటు జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపులోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో మిత్రమండలి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత మోహన్ రుషి రచించిన 'దిమాఖ్–ఖరాబ్' అనే పుస్తకాన్ని నమస్తే తెలంగాణ ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తమాన కవులు, రచయితలు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక దృష్టిని సారించి పుస్తకాలను కూడా రాయాలన్నారు. మేధావుల జీవిత చరిత్రలను గమనిస్తే వారందరూ పుస్తక ప్రియులు అవుతారన్నారు. పుస్తక పఠనం జీవితాలనే మార్చేస్తుందని తెలిపారు. మోహన్ రుషి రచించిన పుస్తకంలో ఎంతో అర్థం ఉందని చెప్పారు. ఇలాంటి పుస్తకాలను ప్రతిఒక్కరూ చదవాలని కోరారు. కార్టూనిస్ట్ శంకర్, మానవ హక్కుల వేదిక నాయకులు పి.సుబ్బారావు, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, కవులు, రచయితలు పున్న కృష్ణమూర్తి, అంబటి సురేందర్‌రావు, నోముల సత్యనారాయణ తదితరులున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

నల్లగొండ / గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
28.2°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



ఈ వారం వ్యవసాయ సూచనలు



వరి

కాండం తొలుచు పురుగు.. నివారణ

- పిలకలు వేసే దశలో ఉన్న వరి పంటను కాండం తొలుచు పురుగు ఆశించడం వల్ల మొవ్వ చనిపోయి కంకి ఏర్పడదు.
- ఈ పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరానికి 4–5 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి, ప్రతి వారానికి బుట్టకు 25–30 మగ రెక్కల పురుగులు గమనించినప్పుడు లేదా చదరపు మీటరుకు ఒకతల్లి పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- ప్రధాన పొలంలో ఈ పురుగు సమస్యను తగ్గించడానికి ఎకరానికి 10 కేజీల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న



- ప్రస్తుతం పూతదశలో ఉన్న మొక్కజొన్నను కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపర్చడం గమనించడం జరిగింది.
- ఈ పురుగు ఆశించడం వల్ల విచ్చిన ఆకులపై రంధ్రాలు వరుస క్రమంలో గమనించవచ్చు. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం వల్ల మొవ్వ చనిపోయి గొడ్డు మొక్కగా ఏర్పడును (డెడ్‌హార్ట్).
- కాండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేక క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్.సీ 0.3 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. 25–30 రోజుల పైరులో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3 కిలోలు ఆకుల సుడులలో వేయాలి.

పత్తి

రసం పీల్చే పురుగుల నివారణకు ప్రత్యేక సూచనలు

- నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది.
- రసం పీల్చే పురుగుల నివారణకు తొలిదశలో వచ్చల విడిగా రసాయన మందులు పిచికారీ చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి.
- కాండానికి మందు పూత మూడుసార్లు అనగా 30,45 రోజుల్లో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో మరియు 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి.
- కలుపు మొక్కలు ముఖ్యంగా వయ్యారిభామ, తుత్తురు బెండ లాంటి కలుపు మొక్కలు చేను చుట్టూ లేకుండా చేసుకోవాలి.
- తెల్లదోమ నివారణకు మందుల పిచికారీతో పాటు మార్కెట్‌లో లభించు పసుపు రంగు జిగురు పూసిన అట్టలను (ఎల్లోస్టికీ ట్రాప్స్) ఎకరానికి 10 చొప్పున అమరిస్తే తెల్లదోమలు ఆకర్షింపబడి జిగురుకు అంటుకుని చనిపోతాయి.
- ఒకే గ్రూపునకు చెందిన పురుగు మందులను వెంట వెంటనే పిచికారీ చేయకుండా, వేర్వేరు గ్రూపులకు సంబంధించిన పురుగు మందులను మార్చిమార్చి పిచికారీ చేయాలి.

సోయాచిక్కుడు

ఆకుముడత, ఆకుగూడు పురుగు

- ఈ పురుగులు ఆకుల అంచులను లేదా ఆకులను కలిపి గూడు కట్టుకుని ఆకులలోని పత్రహరితాన్ని గీకి తింటాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కాండం తొలిచే ఈగ

ఆలస్యంగా విత్తిన సోయాచిక్కుడులో కాండం తొలిచే ఈగ ఆశించి నష్టపరుస్తుంది

- ఈ పురుగు తల్లి పురుగుల లేత ఆకులపై చిన్న గుంటలు చేసి గుడ్లు పెడతాయి.
- గుడ్ల నుంచి వెలువడిన లార్వాలు కాండంలోనికి చేరి తినడం వల్ల మొక్కలు వడలిపోయి పూర్తిగా ఎండిపోతాయి.
- దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డైక్లోరోవాస్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 5 కిలోలు వేయాలి.

విస్తరణ సంచాలకులు
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ
రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.146	రూ.172

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు





తాళ్లగడ్డ : చివ్వెంల మండలంలోని కుడకుడ గ్రామంలో గల వీరన్నస్వామి దేవాలయం ఎదురు సందులో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. వర్షాకాలంలో బురదమయంగా మారి దోమలకు నిలయంగా మారుతోంది. – ఫొటో పంపిన వారు, గిరి, కుడకుడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

'ఆత్మ' నువ్వెక్కడ..?

- ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు కల్పించని అవగాహన
- మొక్కుబడిగా సదస్సులు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ



సూర్యాపేటరూరల్ : వివిధ పంటల సాగులో రైతులు ఆధునిక పద్ధతులపై అవగాహన కరువవుతోంది. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించేలా రైతులకు అవగాహన కల్పించేదుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పథకం (ఆత్మ) నిర్వీర్యం అవుతోంది. ఈ సంస్థ ద్వారా వ్యవసాయశాఖ రైతులకు నిర్వహించివల్సిన అవగాహన సదస్సులు, ప్రదర్శనలు ఎక్కడా కానరావడం లేదు. సూర్యాపేట మండలంలో కూలీలు దొరకక రైతులు వ్యవసాయ పనులకు యంత్రాలను ఉపయోగిస్తున్నా.. వాటి పనితీరు, ప్రయోజనాలు తెలిపే వారు కరువయ్యారు. దీంతో ఆధునిక వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది.

అవగాహన సదస్సులేవీ?

సూర్యాపేట మండలంలో మొత్తం 11,090 మంది రైతులు ఉన్నారు. 27 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఆత్మ ద్వారా రైతులకు సాంకేతికమైన పరిజ్ఞానాన్ని అందించడంలో భాగంగా అవగాహన సదస్సులు, ప్రదర్శనలు నిర్వహించాల్సి ఉండగా, సూర్యాపేట మండలంలో మాత్రం ఆత్మకు సంబంధించిన కార్యక్రమాలు ఎక్కడా అమలు కావడం లేదు. ఆత్మ అనే పథకం ఉంటుందన్న విషయం కూడా రైతులకు తెలియకపోవడం ఇక్కడి అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. గ్రామ గ్రామానికి తిరిగి రైతులకు సాంకేతికతపై అవగాహన కల్పించాల్సి అధికారులు అడపాదడపా ఎక్కడో ఒక గ్రామంలో 10 మంది రైతులకు పోగు చేసి సదస్సులు నిర్వహిస్తూ.. చేతులు దులుపుకుంటున్నారు తప్పితే పూర్తిస్థాయిలో పథకాన్ని అమలు చేయడం లేదు.

ఆత్మ అంటే..

రైతులకు సాంకేతికపరమైన విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ప్రవేశపెట్టిన పథకం ఆత్మ. ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వం 2001లో ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి రెండు సంవత్సరాలకో సారి జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కమిటీలను వ్యవసాయాధికారుల సమక్షంలో ఎన్నుకుంటున్నారు. సూర్యాపేట మండలంలోనూ ఆత్మ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నికైనప్పటికీ రైతులకు ఒరిగిందేమీ లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల వద్దకు వెళ్లి శాస్త్ర, సాంకేతికపరమైన అవగాహన కల్పించాలి, కొత్తగా వచ్చే యంత్రాల పనితీరు వాటి ప్రయోజనాలను రైతులకు వివరించాలి. యంత్రాలతో ప్రదర్శనలు నిర్వహించాలి. అంతే కాకుండా సమగ్ర వ్యవసాయ సాకారానికి తోడ్పడే పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, చేపల పెంపకం వంటి శాఖల్లో టెక్నికల్‌గా వచ్చే అనేక మార్పులను, చేర్పులను అందుకు సంబంధించిన అధికారులకు వివరించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఇందుకు రూ.లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసినా ప్రయోజనం లేని పరిస్థితి నెలకొంది.

నిధులు ఏమవుతున్నట్లు ..!

రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు గాను మండలానికి రూ.లక్షల నిధులు ప్రభుత్వం విడుదల చేస్తోంది. వీటిని ఆరా తీసి ప్రశ్నించడంలో కమిటీ ముందుకు వెళ్లకపోవడంతో రైతులకు ఆత్మ ప్రయోజనాలు అందడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులు ఇంత వరకు ఖర్చు పెట్టిన దాఖాలాలు ఎక్కడా కనిపించడం లేదు. అలాగని ప్రభుత్వ ఖజానాలో ఉండడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపి తమకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్యంపై అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉంది



ఆత్మ ఆధ్వర్యంలో గత సంవత్సరం రెండు రైతు శిభిరాలకు రైతులను మండలం నుండి తీసుకెళ్లాం. ఆత్మ వారే ఖర్చులు భరించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు తీసుక వెళ్లలేదు. రైతు అవగాహన సదస్సులు వారి సహకారంతోనే నిర్వహించాల్సి ఉంది.

– అరుణ, ఏఓ, సూర్యాపేట

న్యూస్ బాక్స్

పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేట : ప్రభుత్వ ఉద్యోగుల నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన సామూహిక సెలవుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మన్నూరి నాగన్న మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులంగా సామూహిక సెలవు పెట్టి సంఘం నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్, జిల్లా కార్యదర్శులు ప్రసాద్, జానయ్య, డివిజన్ అధ్యక్షులు నేరెళ్ల దేవయ్య, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

వట్టిఖమ్మంపహాడ్‌లో వనభోజనాలు



చివ్వెంల : మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామస్తులు ఆదివారం వన భోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా గంపలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో వ్యవసాయ బావుల వద్ద వంట వార్పు చేసుకుని అక్కడే తిని, ఆటాపాటలతో గడిపి సాయంత్రం ఇళ్లకు తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగుల యల్లమ్మగుర్వయ్య, ఎంపీటీసీ పబ్బుసైదులు, రావిచెట్టు సత్యం, గోగుల రాజ్‌కుమార్, డాకూరి లింగయ్య, అవినాష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

సూర్యాపేటటౌన్ : కేజీబీవీ టీచర్లు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో సమస్యల కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. 10వ పీఆర్సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య, జిల్లా కార్యదర్శులు సీహెచ్.వీరారెడ్డి, ఎన్.వి.సత్యనారాయణ, జి.వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి ముత్యాలమ్మకు బోనాలు







పూజలు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, బోనం ఎత్తుకుని వస్తున్న మహిళ, యువతి

సూర్యాపేట : ఇంద్రవెల్లి ముత్యాలమ్మ (బోనాలు) పండుగను ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ వాసులు ఘనంగా జరపుకున్నారు. ఉదయం నుంచే భక్తులు బోనాలు వండుకున్న భక్తులు డప్పు వాయిద్యాల మధ్య ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కౌన్సిలర్ బైరు దుర్గయ్యగౌడ్ నివాసంలో మంత్రి జగదీశ్‌రెడ్డి బోనాన్ని ఎత్తారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్‌వైవి,గండూరి ప్రకాష్, కట్కూరి గన్నారెడ్డి, శనగాని రాంబాబుగౌడ్, కక్కిరేణి నాగయ్యగౌడ్, ఉప్పల ఆనంద్, తూడి నర్సింహారావు, పల్స వెంకన్నగౌడ్, అప్పారావు, టైసన్ శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, బైరు వెంకన్నగౌడ్, కక్కిరేణి సత్యనారాయణగౌడ్, షేక్ జహీర్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఈద ప్రవీణ్, నాగుల వాసు, మహేష్, కుమార్, సాయికిరణ్, ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



అమ్మవారి సన్నిధిలో చిన్నారి

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి

చివ్వెంల : గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రతి రోజు సూర్యాపేటకు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు రెండు కిలో మీటర్ల మేర నడుస్తున్నాం. రాత్రి వేళలో హైవే వద్ద నుంచి గుంజలూరు గ్రామానికి వచ్చే క్రమంలో మహిళలు భయపడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కారించాలి.

బొల్లికొండ సైదులు, గుంజలూరు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

27న వినియోగదారుల రాష్ట్ర స్థాయి చైతన్య సదస్సు

నల్లగొండ టూటౌన్: వినియోగదారుల రాష్ట్ర స్థాయి చైతన్య సదస్సు ఈనెల 27వ తేదీన నల్లగొండలోని లయన్స్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలె వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జిల్లా వినియోగదారుల ఫోరం చైర్మన్ క్రిష్టఫర్ హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలోని వినియోగదారులు సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల

భవనాన్ని మార్చాల్సిందే..!

- కోదాడలో అధికారులకు తేల్చిచెప్పిన విద్యార్థినుల తల్లిదండ్రులు
- పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ
- అప్పటి వరకు సెలవులు ఇవ్వాలన్న పేరెంట్స్
- 320 మందిలో ఇంటిబాట పట్టిన 140 మంది విద్యార్థినులు


విజిలెన్స్ అధికారులకు సమస్యలను వివరిస్తున్న విద్యార్థినుల పేరెంట్స్

కోదాడ :

కోదాడ పట్టణ పరిధిలో ఉన్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను సరైన వసతులు ఉన్న భవనంలోకి మార్చాలని, లేకపోతే తమ పిల్లలకు టీసీలు ఇవ్వాలని తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిన విజిలెన్స్ అధికారులను పట్టుబట్టారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆదివారం రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు చెందిన సంబంధిత శాఖ విజిలెన్స్ అధికారులు పాఠశాలను పరిశీలించడానికి వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు భవనంలో 320 మందికి ఉండాల్సిన మరుగుదొడ్లు, స్నానాల గదులు, తరగతి గదులు, డైనింగ్ రూం వివరాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. భవనం పట్టణానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉందని, రాత్రి సమయంలో దోమల బెడద ఎక్కువగా ఉందని వాపోయారు. వర్షం వచ్చిందంటే బయట కాలు పెట్టలేని పరిస్థితి నెలకొందని అధికారులకు సమస్యలు ఏకరువు పెట్టారు. నెల రోజుల నుంచి విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 320 మందికి దాదాపుగా 140 మంది విద్యార్థినులు ఉండలేక వెళ్లిపోయారని తెలిపారు.

పదిరోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం..

పదిరోజుల్లో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని, ఇప్పటికి ఇప్పుడు భవనం మార్చాలంటే కొన్ని ఇబ్బందులు ఉంటాయని తల్లిదండ్రులకు చెప్పారు. భవన యజమానికి రెండురోజుల క్రితమే ప్రభుత్వం రూ.మూడు లక్షలు ఇచ్చిందని తెలిపారు. అయితే ఆ మూడు లక్షల రూపాయలు ప్రభుత్వానికి మేము విరాళాలు వేసుకుని ఇస్తామని, భవనాన్ని మాత్రం మార్చాల్సిందేనని తల్లిదండ్రులు అధికారులకు తేల్చిచెప్పారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పిల్లలకు సెలవులు ఇప్పించాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మైనార్టీ గురుకుల విజిలెన్స్ అధికారులు ఎండి ఉస్మాన్‌అలీ, కె.కాశన్న ఖమ్మం జిల్లాకు చెందిన విజిలెన్స్ అధికారులు ఎండి బాబు, సీఐ జమీల్‌పాషా ఉన్నారు.

మైనార్టీ స్కూల్ విద్యార్థులకు భువనగిరి ఖిలాపై రాక్‌క్లైంబింగ్ శిక్షణ


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

భువనగిరి : తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో మైనార్టీ విద్యార్థులకు ఆదివారం భువనగిరి ఖిలాపై రాక్ క్లైంబింగ్‌పై శిక్షణ నిర్వహించారు. ఎవరెస్టు శిఖరం అధిరోహికుడు బచ్చనపల్లి శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఈశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన 70 మంది మైనార్టీ విద్యార్థులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఈకార్యక్రమంలో తొలిరోజు విద్యార్థులకు రాక్ క్లైంబింగ్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల శిక్షణ పూర్తయిన అనంతరం వీరిలో పది మంది విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. అనంతరం బాలురకు రెండురోజు ల శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. వీరిలో 15మందిని ఎంపిక చేసి రెండో దశ కింద వీరికి లడాఖ్, డార్జిలింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. మూడో విడత కింద కిలిమంజారో పర్వతారోహణకు వెళ్తారని చెప్పారు. శిక్షణలో భాగంగా 80, 100, 300 ఫీట్ల ఎత్తు నుంచి రాక్ క్లైంబింగ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలేరు మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ అలీమొద్దీన్, ఫిజికల్ డైరెక్టర్లు సుధాకర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, సిబ్బంది రాకేష్, కృష్ణహిందు, నిర్మలతోపాటు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఆనంద్‌కుమార్, ఇటీవల కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన శ్రీకుమార్, అరుణ్‌కుమార్‌లు ఉన్నారు.

గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి సంఘం కాపరి పాస్టర్ సామ్యేల్ కిరణ్‌కు డాక్టరేట్


సామ్యేల్ కిరణ్‌ను సన్మానిస్తున్న క్రైస్తవులు

తాళ్లగడ్డ(సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో గల గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి సంఘం కాపరి పూజార్ల సామ్యేల్ కిరణ్‌ను రాజమండ్రికి చెందిన యుసీఎం బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. కిరణ్‌కు డాక్టరేట్ రావడంతో ఆదివారం చర్చి కమిటీ సభ్యులు సూర్యాపేటలో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ యేసురత్నం, 20వవార్డు కౌన్సిలర్ బీరవోలు శ్రీవిద్యాశేఖర్‌రెడ్డి, 6వవార్డు కౌన్సిలర్ కల్లెపల్లి మహేశ్వరి, దశరథ, చర్చి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్‌షిప్‌లో ఉమ్మడి జిల్లా జట్టుకు కాంస్య పతకం


కాంస్య పతకాన్ని సాధించిన జట్టు

భువనగిరిఅర్బన్ : రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 17 నుంచి 20 వరకు జరిగిన 51వ రాష్ట్ర స్థాయి ఖోఖో చాంపియన్‌షిప్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు కాంస్య పతకాన్ని సాధించినట్లు ఖోఖో సంఘం భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. వెంకటనారాయణగౌడ్, నాతి కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం వారు భువనగిరిలో కాంస్య పతకం సాధించిన ఖోఖో జట్టును అభినందించారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి


రాయినిగూడెంలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

సూర్యాపేటరూరల్ : నిరక్షరాసుల్ని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లు కృషి చేయాలని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం సూర్యాపేట మండలంలోని రాయినిగూడెం గ్రామంలో గల సాక్షరభారత్ కేంద్రంలో నిర్వహించిన జాతీయ సార్వత్రిక పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ సార్వత్రిక పరీక్షల్లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పదిమంది చొప్పున పదివేల మంది పరీక్ష రాస్తున్నట్లు వెల్లడించారు. గతంలో సరిగా పరీక్ష రాయని వయోజనులు, సాక్షరభారత్ కేంద్రంలో పాఠ్యపుస్తకాలు చదివిన వారు, అమ్మనాన్న చదువు ద్వారా అక్షరాలు నేర్చుకున్న వారందరూ సార్వత్రిక పరీక్ష రాస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రాసిన వారికి బేసిక్ లిటరసీ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట స్టేట్ అబ్జర్వర్ ఇంద్రాణి, గ్రామ సర్పంచ్ ఎడ్ల గంగాభవాని వీరమల్లు యాదవ్, ఎంపీటీసీ ఎల్గూరి వెంకటేశంగౌడ్, వయోజనవిద్య ఏపీఓ ప్రసాద్, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ రామసాని స్నేహలత, గ్రామ కోఆర్డినేటర్ ఎడ్ల వెంకన్నయాదవ్ ఉన్నారు.

నమో: మట్టి గణపాయ!

- మట్టి విగ్రహాలను నెలకొల్పేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు
- ఉచితంగా పంపిణీ చేసేందుకు కలెక్టర్ నిర్ణయం
- ఇప్పటికే 70 విగ్రహాల కొనుగోలు



కోదాడలో మట్టి విగ్రహాలకు రంగులు అద్దుతున్నకూలీలు



దురాజ్‌పల్లి(సూర్యాపేట)/కోదాడ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వినాయక చవితికి మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమావేశమైన కలెక్టర్ సురేంద్రమోహన్ మట్టి విగ్రహాలను నెలకొల్పేలా చూడాలని ఆదేశించారు. దీంట్లోభాగంగా ఈ సారి మట్టితో తయారు చేసిన దాదాపు 50 వేల చిన్న విగ్రహాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పీఓపీ) విగ్రహాలను నిషేధిస్తూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలనే వాడాలని కలెక్టర్ కోరడంతో రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ సమితి సానుకూలంగా స్పందించింది. జిల్లా వ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చెయ్యడానికి అంగీకరించింది. అయితే కోదాడలో మట్టి విగ్రహాల తయారీని తెలుసుకున్న కలెక్టర్ స్వయంగా అక్కడికెళ్లి వారితో మాట్లాడి ఇప్పటికే 70 మట్టి విగ్రహాలను కొనుగోలు చేశారు. దీంతో పరిసర గ్రామాల ప్రజలు కూడా ప్లాస్టరాఫ్ ప్యారీస్‌తో చేసిన గణపతుల కన్నా మట్టి గణపతులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతుండడం గమనార్హం.

నలుగురితో ప్రారంభమై..

రెండు సంవత్సరాల క్రితం కోదాడలో నలుగురు యువకులు ప్రారంభించిన ఈ మట్టి విగ్రహాల తయారీ నేడు 10 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది. అడుగు నుంచి 15 అడుగుల మట్టి విగ్రహాలను ఇక్కడ తయారు చేస్తున్నారు. దాదాపు 8 నెలల నుంచి వారు చెరువుల్లో లభించే రేగడి మట్టి, కొబ్బరిపీచుతో తేలికపాటి చెక్కలతో ఈ విగ్రహాల తయారీని మొదలు పెట్టారు. ప్రస్తుతం వాటి తయారీ చివరి దశకు చేరింది. స్వయం ఉపాధి పొందడంతో పాటు పర్యావరణ హితమైన గణపతులను తయారు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అయితే విగ్రహాలను మట్టితో చేస్తుండడంతో అవి సెట్ కావడానికి ఎక్కువ సమయం పడుతోందని.. దీంతో విగ్రహాల తయారీ ఆలస్యం అవుతోందని తయారీదారులు పేర్కొంటున్నారు.

8 నెలలు కష్టపడితే 100 విగ్రహాలు



మట్టి విగ్రహాలను తయారు చేయడానికి చాలా కష్టపడుతున్నాం. దాదాపు 8 నెలలుగా కష్ట పడితే 100 విగ్రహాలను తయారు చేయగలిగాం. ప్రజల నుంచి ఆదరణ లభిస్తే మరిన్ని విగ్రహాలను తయారు చేస్తాం. ఎలాంటి రంగులు, రసాయనాలు లేకుండా విగ్రహాలను తయారు చేస్తున్నాం.

\- పురుషోత్తమాచారి, కోదాడ

మట్టి విగ్రహాలను కొనుగోలు చేయాలి



పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను కొని భక్తులు మమ్ములను ఆదరించాలి. వారు కొంత ప్రోత్సహిస్తే మరిన్ని విగ్రహాలను తయారు చేయగలం. జిల్లా కలెక్టర్‌గారి ప్రోత్సాహం మరువలేం. వచ్చే సంవత్సరం వినాయ చవితికి గాను జిల్లా మొత్తానికి సరిపడే మట్టి విగ్రహాలను తయారు చేస్తాం.

\-పరిపూర్ణాచారి, కోదాడ

పీఓపీ విగ్రహాల నివారణకు చర్యలు



పీఓపీ విగ్రహాల వాడకం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుంది. జిల్లా వ్యాప్తంగా 50 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. మట్టి విగ్రహాల తయారీకి రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ సమితిని ఆర్థికసాయం అడిగాం. సానుకూలంగా స్పందించారు.

\- సురేంద్రమోహన్, కలెక్టర్, సూర్యాపేట

సీపీఎస్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా జానయ్య



పత్రాన్ని అందుకుంటున్న జానయ్య

అర్వపల్లి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో జానయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా నియామక పత్రాన్ని ఆ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నూరు నాగన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి గుయ్యని ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురభి శేఖర్, దేవయ్య, సుభాష్, నాగయ్య, రామకృష్ణ, సురేందర్, సత్యం, నవీన్‌కుమార్, అశోక్, వరుణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



బానోతు దివ్య



ధరావత్ వంశీ

మఠంపల్లి (హుజూర్‌నగర్) : మండలంలోని భీల్యానాయక్ తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులు బానోతు దివ్య, ధరావత్ వంశీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కె.బాబు, పీఈటీ మన్నెం సీతారాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న నల్లగొండలో జరిగిన రూరల్ ఒలిపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. కాగా ఈ నెల 24, 25 తేదీల్లో నల్లగొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటున్నారని తెలిపారు.

తెలంగాణలో పోలీస్ రాజ్యం : 'టీమాస్'



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

సూర్యాపేట : తెలంగాణలో పోలీసుల రాజ్యం నడుస్తోందని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు తాటి రమేష్ ఆరోపించారు. ఆదివారం పబ్లిక్‌క్లబ్ ఆడిటోరియంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక జిల్లా సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీమాస్ రాష్ట్ర నాయకుడు బి.వి.రాఘవులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మధ్య యుగంలోకి తీసుకెళ్లి గుడి, గోపురాలకు కోట్ల రూపాయలు ఇస్తూ మభ్యపెడుతున్నారన్నారు. టీమాస్ ఫోరమ్ జిల్లా సమన్వయ కర్త ధీరావత్ రవినాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు, బీసీ సంక్షేమ సంఘం, మాలమహానాడు రాష్ట్ర నాయకులు వసంత సత్యనారాయణ పిళ్లే, తల్లమళ్ల హుస్సేన్, ప్రజా సంఘాల నాయకులు కోట రమేష్, అంగిరేకుల నాగార్జున, ఖలీద్ అహ్మద్, దాసరి రాములు, స్టాలిన్, సీహెచ్.రాములు, నామా నాగయ్య, లింగిడి వెంకటేశ్వర్లు, బొమ్మకంటి కొమరయ్య, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున్ రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కె.యాదగిరిరావు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, చెరుకుసత్యం, గోవింద్ పాల్గొన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి

గరిడేపల్లి (హుజూర్‌నగర్) : రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల సంఖ్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు రాంబాబు గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం గరిడేపల్లి బీసీ సంక్షేమ ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రైవేట్ ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కొండ సైదుల, వల్లపుదాసు జోష్, పెండెం గుర్వయ్య, నారాయణ, నర్సింహాచారి, వీరబాబు, బద్దె అబ్బయ్య, రాజేశ్వరి, ఇందయ్య, రమాదేవి, సుధ, ప్రమీల పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు లీడర్‌షిప్ పురస్కారం రావడం పట్ల హర్షం



సమావేశంలో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును 2017 సంవత్సరానికి గాను భారత ఆహార, వ్యవసాయ మండలి అగ్రికల్చరల్ లీడర్‌షిప్ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే రైతుల కోసం పనిచేస్తున్న సీఎం ఉన్నారంటే అది కేసీఆర్‌ఒక్కరే అని తెలిపారు. వ్యవసాయం దండగా అన్న రోజుల నుంచి వ్యవసాయం పండగ అన్న రోజుల్లోకి రైతులను తీసుకొచ్చిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. దేశంలోనే నంబర్ వన్ పాలన సాగిస్తున్నారన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సూర్యాపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌కు ఈ అవార్డు రావడం పట్ల సూర్యాపేట జిల్లా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో నాయకులు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, పాటి నాగిరెడ్డి, తూడి నర్సింహారావు, నేరెళ్ల మధు, సూదిని శేఖర్ రెడ్డి, నల్లపాటి అప్పారావు, ఎల్గూరి రాంబాబు గౌడ్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలతో పశువులకు మెరుగైన వైద్యం



బేతవోలులో పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జేసీ సంజీవరెడ్డి

చిలుకూరు (కోదాడ) : ప్రత్యేక శిబిరాలతో గ్రామాల్లో పశువులకు మెరుగైన వైద్యం అందుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బేతవోలు గ్రామంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశువైద్య శిబిరాల ద్వారా పల్లెపల్లెన పశువైద్య సేవలు అందుతాయన్నారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఆ తర్వాత జెర్రిపోతులగూడెం, ఆచార్యుల గూడెం, చెన్నారిగూడెం, పోలేనిగూడెం గ్రామాల్లో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో విశ్వ విద్యాలయం పశువైద్య విద్యార్థులు దాదాపు రెండువేలకు పైగా పశువులకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ జేడీ నరసింహారెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.శశిధర్‌రెడ్డి, ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ వట్టికూటి చంద్రకళనాగయ్య, తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు, పీవీ.నర్సింహారావు వెటర్నరీ కాలేజీ ప్రిన్సిపాల్ కొండల్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజన్న, రిటైర్డ్ జేడీ కెవిఎస్‌రెడ్డి, సర్పంచ్ తాళ్ళూరి పద్మా శ్రీనివాస్, ఎంపీటీసీ మైలారిశెట్టి మంగమ్మ, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, వైద్యాధికారులు ఉషారాణి, వీరారెడ్డి, జగదీశ్వరీ అఖిల, మమత, శ్రీజతోపాటు 75 మంది పశువైద్య కళాశాల విద్యార్థులు, 25 మంది ఆచార్యులు, 25 మంది సిబ్బంది పాల్గొన్నారు.

సగానికిపైగా పూర్తయిన సాదాబైనామాలు : జేసీ

హుజూర్‌నగర్ రూరల్ : జిల్లాలో సాదాబైనామాల ప్రక్రియ సగానికి పైగా పూర్తయిందని జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. మండలంలోని బూరుగడ్డ ఆలయానికి వచ్చిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో లక్ష 10 వేల దరఖాస్తులు రాగా వాటిలో 57 వేలకు పైగా విచారణను పూర్తి 13బి ఫారం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా దాదాపు 53 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లాలో రేషన్ కార్డులకు ప్రస్తుతం బియ్యం, గోధుమలు, కిరోసిన్ అందజేస్తున్నట్లు తెలిపారు. అన్నపూర్ణ, ఏఏవై కార్డులకు వీటితో పాటు పంచదార ఇస్తున్నట్లు చెప్పారు. బూరుగడ్డ దేవాలయ భూములకు సంబంధించి కౌలు వసూళ్లకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జేసీ స్పష్టం చేశారు.

లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడిగా రవికుమార్



రవికుమార్

కోదాడ : లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కోదాడకు చెందిన రావెళ్ల రవికుమార్‌ను నియమించినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు జిల్లా బాధ్యతలు అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ, నాయకులు శ్రీవాస్తవ, డాక్టర్ పాండురంగారావు, సాతులూరి గోవిందరావులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ నాయకులు ఆయన్ను శెట్టి నరేంద్ర, రమేష్, రవి, సైదాబాబు, మోహన్‌రావు, సురేష్, పాషా, లింగయ్య, జగన్ అభినందనలు తెలిపారు.

ఆధ్యాత్మికం

యాదాద్రి క్షేత్రం.. భక్తజన సంద్రం


ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ

యాదగిరికొండ (ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదివారం భక్తులతో పోటెత్తింది. శ్రావణమాస చివరి ఆదివారం కావడంతో ఆలయ పరిసరాలు, గర్భాలయం, క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. సుమారు 20 వేల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తుల రద్దీ పెరగడంతో కొండపైకి కార్లను అనుమతించలేదు. దీంతో భక్తులు దేవస్థానం బస్సులు, ఆటోల్లో కొండపైకి చేరుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.


క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు


స్వామి వారి సేవ నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

ఘనంగా నిత్యపూజలు


పంచామృతాలతో అభిషేకిస్తున్న అర్చకుడు


నిత్య కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

యాదగిరికొండ (ఆలేరు) : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిత్య పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో పాటు ఆరాధన, బాలభోగం కార్యక్రమాలు నిర్వహించా రు. అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక సేవలో అధిష్టింపచేసి రకరకాల పుష్పాలతో అర్చన గావించారు. అలాగే ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకారం చేశారు. సాయంకాలం ఉత్సవ మూర్తులను ప్రత్యేక గజవాహన సేవలో బాలాలయంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, గట్టు యాదగిరిస్వామి, మంగళగిరి నరసింహామూర్తి, ఆలయ అధికారులు దోర్భల భాస్కరశర్మ, రఘు, వేముల వెంకటేశ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

యాదగిరికొండ (ఆలేరు): యాదాద్రి ప్రధానాలయ నిర్మాణ పనులను ఆదివారం సాంకేతిక నిపుణుల కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాబురావు మాట్లాడుతూ సమయం దగ్గర పడుతుండడంతో పనులను వేగవంతం చేయాలని సభ్యులకు సూచించారు. అలాగే ప్రధానాలయం పనులను త్వరితగతిన ప్రారంభించాలని చెప్పారు. ఆళ్వార్ల విగ్రహ పీఠాలు తేవడం, వాటిని తయారు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితేనే ఆలయానికి కావాల్సిన స్థలం అనుకూలంగా మారుతుందని చెప్పారు. బ్రహ్మోత్సవాల వరకు రాజగోపురాల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే ఇంజినీరింగ్ చీఫ్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే పెద్దపెద్ద భారీ క్రేన్లు, మిషన్లు పెట్టుకోవడానికి అనుకూలమైన స్థలం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైటీడీఏ అధికారులు రమేశ్, రామకృష్ణ, స్థపతి వేలు, ఆర్కిటెక్టు ఆనంద్‌సాయి, డిజైనర్సు తదితరులు పాల్గొన్నారు.


చీఫ్ ఇంజినీర్ రవీందర్‌రెడ్డికి ప్రసాదం అందజేస్తున్న అధికారి

సేవే ధ్యాసగా..

అర్వపల్లి (తుంగతుర్తి): ఉద్యోగ విరమణ అనంతరం సేవా కార్యక్రమాలే ధ్యాసగా ముందుకు సాగుతున్నాడు జాజిరెడ్డిగూడేనికి చెందిన కర్నాటి రంగయ్య. ఆయన ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందాక వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామంలోని గ్రంథాలయంలో గదిని ఏర్పాటు చేసి రూ.20వేల విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలు బహూకరించారు. అలాగే ఫర్నిచర్ కూడా ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రంథాలయ భవనానికి చుట్టూ ప్రహరీ కూడా నిర్మించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో ప్రతి ఏటా పేదలకు అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా ప్రతి వేసవిలో అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలో ప్రయాణికుల దప్పిక తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాడు. కొమ్మాలలో దళిత కుటుంబానికి చెందిన యువతి వివాహానికి పుస్తె మెట్టెలు చేయించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సాయమందిస్తున్నాడు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు సమీపంలో వాసవి కన్యకాపరమేశ్వరి అన్నదాన సత్రంలో స్వచ్ఛందంగా ఓ గది కట్టించాడు. సూర్యాపేట పట్టణంలో వివిధ సందర్భాల్లో పేద మహిళలకు చీరలను కూడా పంచాడు.

నా శక్తి మేర సాయం చేస్తున్నా..

నేను ఉద్యోగ విరమణ పొందాక సేవా కార్యక్రమాలు ప్రారంభించా. ఇప్పటికీ అనేకమంది పేదలకు వస్త్రాలు బహూకరించా. గ్రంథాలయానికి ప్రహరీ నిర్మించి పోటీ పరీక్షలకు సమాయత్తం అయ్యే పిల్లలకు పుస్తకాలు, ఫర్నిచర్ సమకూర్చా. పేదవారి పెళ్లిళ్లకు సాయమందించా. ప్రతి వేసవిలో చలి వేంద్రాలు ఏర్పాటు, పేదలకు అన్నదానం, వస్త్రదానం చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు కూడా తన శక్తి మేర సాయపడుతున్నా.

- కర్నాటి రంగయ్య, సీనియర్ సిటిజన్, జాజిరెడ్డిగూడెం


జాజిరెడ్డిగూ...
గ్రంథాలయ...
తాను కట్టిం...
ప్రహరీ వద్ద...

ఆదర్శం.. శెట్టి బాలయ్య

భువనగిరి : భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ శెట్టి బాలయ్య సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. 2001లో ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా రిటైర్డ్ అయిన ఆయన ఇప్పటి వరకు నిర్విరామంగాసామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నాడు. వివిధ సంస్థలలో సభ్యుడిగా ఉంటూ సీనియర్ సిటిజన్ హోదాలో సేవాకార్యక్రమాలు చేస్తున్నాడు. 6 పదుల వయసు దాటినా అలుపు ఎరగకుండా సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.

బాలయ్య సేవలు

2006లో భువనగిరి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న సుమారు 400 మంది పేదవారికి దుస్తులు, 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. పట్టణంలోని తాతానగర్ ప్రభుత్వ జూనియర్ ఆవరణలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు భువనగిరి, పరిసర పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పలకలు, షూలు పంపిణీ చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10 తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి రూ. 8000 చొప్పున అందజేస్తున్నారు. డివిజన్ స్థాయిలో ఉన్న ప్రభుత్వ... పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన పేదవిద్యార్థు... స్కాలర్‌షిప్ పేరుతో ప్రథమ స్థానంలో వచ్చి... విద్యార్థికి రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో వచ్చిన వారికి రూ. 8 వేలు, తృతీయ స్థానం...

విద్యార్థినులకు చెక్కులు అందజేస్తున్న బా...



సామాజిక సేవ చేయడమే లక్ష్యం



రాబోయే కాలంలో పేద వారికి మరింతగా సేవలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఇప్పటికే పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణంలో తమ వంతు కృషిచేశా. తమ మిత్రుల సహకారంతో మరింతగా సేవలు చేసేందుకు కృషి చేస్తా.

- శెట్టి బాలయ్య, సీనియర్ సిటిజన్

సీనియర్ సిటిజన్లకు అ...



నిడమన... సీనియ... ఉద్యో... సహా... దిస్తున... లో రిటై... సర్టిఫికెట్లు... ఏళ్లు పూర్తి చేసుకున... సంఘం తరుపున డిసెంబర్17న ... డే సందర్భంగా సన్మానం చేస్తున్నా... దించడంలో సహాయం, హెల్త్ కా... వారి కుటుంబంలో సమస్యలున్నా...

- కందగ...
అసోసియే...

...డెంలో
...ానికి
...ంచిన
... రంగయ్య





...సేవలో..
అవిశ్రాంతం

విశ్రాంతి వయసుకే కాని.. మనసుకు కాదు అని నిరూపిస్తున్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులు. ఉద్యోగ విరమణ అనంతరం సీనియర్ సిటిజన్స్‌కు వచ్చే ఆరోగ్య, కుటుంబ సమస్యల్లో అండగా నిలుస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, వైద్య శిబిరాల ద్వారా వృద్ధులకు సేవలందిస్తున్నారు. సంఘ సభ్యులంతా ఎప్పటికప్పుడు కలుసుకుంటూ ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటున్న వీరిపై ప్రత్యేక కథనాలు.

నేడు వయోవృద్ధుల దినోత్సవం

- సామాజిక సేవలో రిటైర్డ్ ఉద్యోగులు
- పేదవారికి చేయూతనిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

...లయ్య (ఫైల్)



... వచ్చిన వారికి రూ.5 వేల చొప్పున 2 ఏళ్ల పాటు అందజేశారు. పలుమార్లు పట్టణంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత చికిత్స మందులను పంపిణీ చేశారు.

...న్ని విధాలా సాయం

...మూరు (నాగార్జునసాగర్): ...యర్ సిటిజన్లకు, రిటైర్డ్ ...్యగులకు అన్ని విధాల ...య సహకారాలు అం...న్నాం. ప్రతి నవంబర్ ...ైర్డ్ ఉద్యోగులకు లైఫ్ ... ఇప్పిస్తున్నాం. 70 ...న్న రిటైర్డ్ ఉద్యోగులకు ...అఖిల భారత పెన్షనర్స్ ...్నాం. హెల్త్ కార్డులు అం...్యాంపులు నిర్వహిస్తున్నాం. ... పరిష్కరిస్తున్నాం.

...ట్ల కుభేరుడు, రిటైర్డ్ ఉద్యోగుల ...సియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, నిడమనూరు

11 ఏళ్లుగా ఆత్మీయ సన్మానం



రిటైర్డ్ ఉద్యోగిని సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్ (ఫైల్)


భూదాన్‌పోచంపల్లి (భువనగిరి) : భూదాన్‌పోచంపల్లి మండలకేంద్రానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాచకొండ సత్తయ్య 11 ఏళ్లగా ప్రతి ఏటా పెన్షనర్ డేన రిటైర్డ్ ఉద్యోగులకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరిస్తున్నారు. వివిధ శాఖలలో పని చేసి విరమణ పొందిన ఉద్యోగులందరినీ ఒక వేదిక వద్దకు చేర్చాలని భావించిన ఆయన విరాళాలు సేకరించి 2006లో రిటైర్డ్ ఉద్యోగులకు మండలకేంద్రంలో సొంత భవనాన్ని నిర్మించాడు. మొదట పది మందితో ఆ సంఘాన్ని ప్రారంభించగా ప్రస్తుతం 50 మందికి చేరారు. ఇలా 11 ఏళ్లుగా తోటి రిటైర్డ్ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం చేసి గౌరవిస్తున్నారు. ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు తెలుసుకుని, మీకు మేమున్నామని తోటి ఉద్యోగికి భరోసా కల్పిస్తున్నారు. అంతేకాక మొక్కలు నాటే తదితర సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకొంటున్నారు.

ఏటా సన్మానిస్తాం..

ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులను ఒక దగ్గర చేర్చాను. ఉమ్మడి జిల్లాలోనే రెండో సొంత భవనం నిర్మించుకున్నాం. ప్రతి సంవత్సరం ఉద్యోగులను సన్మానిస్తూ గౌరవించుకుంటున్నాం. అంతేకాక తాను వ్యక్తిగతంగా పలు వృద్ధ, అనాథ ఆశ్రమాలకు బియ్యం, సరుకులను అందజేశాను.

- రాచకొండ సత్తయ్య, రిటైర్డ్ ఉద్యోగి

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



కోదాడ: పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తమ సమస్యగా భావించి అలుపెరగని పోరాటం చేస్తుంటాడు కోదాడకు చెందిన సీనియర్ సిటిజన్, సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్య. కోదాడ పెద్దచెరువు ఆక్రమణ, ప్రభుత్వ వైద్యశాల ఆక్రమణ వంటి అనేక సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నాడు. ఇటీవల కోదాడ ఎన్ఎస్‌పీ క్యాంపు కార్యాలయంలో చెట్లను అక్రమంగా నరికివేసిన విషయంలో జిల్లా అధికారుల ఫిర్యాదు చేసి వారికి రూ.90 వేల జరిమానా కూడా విధింపజేశారు. అంతేకాదు పేదవారికి సాయం అందిస్తున్నాడు.

లంచగొండులపై సమరం



లంచం అనేది ప్రజల పాలిట శాపంగా మారిందని, లంచం అడిగే వారిపై ఫిర్యాదు చేయాలని నిరంతర పోరాటం చేస్తున్నాడు.. కోదాడకు చెందిన మరో సీనియర్ సిటిజన్ పొడుగు హుస్సేన్. కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో జరిగిన అవినీతితో పాటు అక్రమ లేఅవుట్లపై ఫిర్యాదు చేయడమే గాక వారందరిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయించాడు. కోదాడ మున్సిపాలిటీలో పన్నుల విధింపులో జరిగిన జోన్ వివాదంపై ఆయన ఇప్పుడు పోరాటం చేస్తున్నారు. ప్రతిరోజు చొక్కా జేబుకు లంచగొండులపై ఫిర్యాదు చేయండి అనే బ్యాడ్జి తగిలించుకుని పలువురిని చైతన్యం చేస్తుంటారు.

సామాజిక సేవలో వీరయ్య దంపతులు

నడిగూడెం (కోదాడ): సామాజిక సేవలో ముందుకెళ్తున్నారు.. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన సీనియర్ సిటిజన్ మొలుగూరి వీరయ్య దంపతులు. వీరయ్య సాగర్ ఎడమ కాల్వపై లస్కర్‌గా పనిచేసి, ఏడాదిన్నర క్రితం ఉద్యోగ విరమణ పొందారు. నాటి నుంచి తనకు వచ్చే పింఛన్‌తో భార్య లక్ష్మితో కలిసి శక్తి మేరకు పేదలకు సాయం చేస్తున్నారు. ఇప్పటికే మండల కేంద్రంలోని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 60 మంది విద్యార్థులకు అవసరమైన నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఇంకా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న వీరయ్య దంపతులు (ఫైల్)

సేవే ఆయన లక్ష్యం..



కోదాడ పట్టణంలో విశ్రాంత ఉద్యోగులకు చేదోడు వాదోడుగా ఉంటాడు.. విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి అక్కిరాజు వెంకట్రాం. కోదాడలో విశ్రాంత ఉద్యోగులకు తోటి ఉద్యోగులతో కలిసి సొంత భవనాన్ని నిర్మించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. పీఈటీ కావడంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి వారికి ప్రతి సంవత్సరం ఉచితంగా క్రీడా దుస్తులను అందజేస్తుంటారు. అంతేకాదు పెన్సనర్స్ భవనంలో ప్రతి నెలా విశ్రాంత ఉద్యోగులకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. సామాజిక సమస్యలపై వీరు ర్యాలీలు, సెమినార్‌లు నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం సీనియర్ సిటిజన్లకు ఆటల పోటీలు కూడా నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్నారు.

గురుకులాలకే 'సర్వేల్' స్ఫూర్తి

- ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- రూ.18.61 కోట్లతో భవన నిర్మాణ, మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన
- మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటన


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి


శంకుస్థాపన చేస్తున్న మంత్రులు శ్రీహరి, జగదీశ్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గురుకుల పాఠశాలలో రూ.18.61 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు భవనాలు, మౌలిక వసతుల పనులకు ఆదివారం ఆయన విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 310 గురుకుల పాఠశాలలు ఉంటే రాష్ట్రం ఏర్పడ్డాక 530 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. దేశంలోనే వివిధ గురుకుల పాఠశాలలు, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు సర్వేల్ గురుకుల పాఠశాల స్ఫూర్తితో ఏర్పాటైనట్టు చెప్పారు. సర్వేల్ గురుకులానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థి ప్రపంచంలో ఎక్కడైనా తలెత్తుకునే విధంగా పోటీ పడేలా, తీర్చిదిద్దే విధంగా విద్యా విధానం కొనసాగేలా కేజీ టూ పీజీ విద్య రూపొందించిదన్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో దేశంలోనే విద్యా మార్పులకు శ్రీకారం చుట్టింది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా విధానాలతో విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అభివృద్ధి ఏ విధంగా ఉండాలో కేసీఆర్ ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకుని అమలు చేస్తున్నారని తెలిపారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. సభా స్థలంలో ఏర్పాటు చేసిన మద్ది నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద, బడుగు వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. అందులోనే భాగంగా కేజీ టూ పీజీ విద్యా రూపకల్పన జరిగిందన్నారు. తెలంగాణ గురుకుల సంస్థకు రూ.30 కోట్లు ఇస్తే, సర్వేల్ గురుకుల పాఠశాలను మోడల్ గురుకులంగా తీర్చిదిద్దడానికి స్టేట్‌ప్లాన్ నిధుల నుంచి రూ.18.61 కోట్లు కేటాయించామన్నారు. భవనాలను సంవత్సరంలోపు పూర్తి చేసేలా కలెక్టర్ అనితారామచంద్రన్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణరెడ్డి, డీఈఓ రోహిణి, ఆర్డీఓ సూరజ్‌కుమార్, జెడ్పీటీసీ బొల్ల శివశంకర్, పెద్దిటి బుచ్చిరెడ్డి, ఎంపీపీ బుజ్జి, తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, ఎంపీడీఓ కాంతమ్మ, డీసీసీబీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ కేవీఎన్ ఆచారి, సర్పంచ్ మానుపాటి సతీష్‌కుమార్, ఎంపీటీసీ కత్తుల లక్ష్మయ్య, షేక్ షబ్బీర్, నలపరాజు రమేష్, పాశం ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

చౌటుప్పల్‌లో బాలికల గురుకుల కళాశాల ఏర్పాటు

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి


సమస్యలను తెలుసుకుంటున్న శ్రీహరి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో బాలికల గురుకుల కళాశాలను ఏర్పాటు చేయనున్నామని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. ఈ కళాశాల వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభం అవుతుందని, ఇందుకోసం రూ.5 కోట్ల నిధులను విడుదల చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఆదివారం ఆయన సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో కలియ తిరిగారు. తరగతి గదులు, వంట గది, డార్మెటరీ, బాత్‌రూంలు, మరుగుదొడ్లు, ఆట స్థలాన్ని పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన పాఠశాలలో సదుపాయాలు లేకపోవడం బాధకరమన్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన సదుపాయాలు ప్రస్తుతం సరిపోవడంలేదన్న విషయాన్ని గుర్తించానని పేర్కొన్నారు. తక్షణమే మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. మరో 20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 500 మంది విద్యార్థినులకు సరిపడా కిచెన్ రూమ్‌ను అధునాతనమైన పద్ధతులతో నిర్మిస్తామన్నారు. నీటి సమస్య పరిష్కారానికి జీవీఎల్‌ఆర్‌ను నిర్మిస్తామని, ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ల స్థానంలో మరో పది కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆయన వెంట జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, సర్పంచ్ బొంగు లావణ్య, ప్రిన్సిపాల్ రాధారాణి, కేఆర్ మాధవరెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, బొంగు జంగయ్య, ఊడుగు మల్లేష్, బాబాషరీఫ్, ఢిల్లీ మాధవరెడ్డి, వర్కాల రవి ఉన్నారు.

'ఉద్దీపన' రాష్ట్రానికి ఆదర్శం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్దీపన కార్యక్రమాన్ని (ఇంగ్లీష్ మీడియం విద్యను) రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి 30 మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నకిరేకల్‌లో చేపట్టిన ఉద్దీపన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై ఆదివారం హైదరాబాద్‌లోని ఖర్మాన్‌ఘట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఉద్దీపన కార్యక్రమ అమలు తీరు తెన్నులపై సలహాలు, సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ బడిబాట సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరకపోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ విద్య అందకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నట్టు గుర్తించానని తెలిపారు. గడిచిన సంవత్సరంలో నార్కట్‌పల్లి మండలంలో 34 ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రారంభించి సక్సెస్ సాధించామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది నియోజకవర్గంలో 100 పాఠశాలల్లో 110 మంది వలంటీర్లతో రూ.1.10 కోట్ల ఖర్చుతో ఇంగ్లీష్ విద్యను ప్రారంభించామన్నారు. కేరళ నుంచి 15 మంది టీచర్లను రప్పించామని తెలిపారు. మూసివేత దశలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం విద్యలో విద్యార్థులు వచ్చి చేరారన్నారు. సమావేశంలో విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రమేష్, డైట్ ఆంగ్ల బోధకుడు మంగారెడ్డి, నార్కట్‌పల్లి ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కట్టంగూర్ జెడ్పీటీసీ మాద యాదగిరి, వివిధ జిల్లాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైశ్యులకు అధిక సీట్లు కేటాయించాలి

- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గుప్తా

మిర్యాలగూడ టౌన్ : వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు 10 అసెంబ్లీ, 5 పార్లమెంట్ సీట్లను కేటాయించాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సౌత్ ఇండియా ఇన్‌చార్జ్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ సీట్లు ఉంటే.. టీఆర్ఎస్ ఒకటి, బీజేపీ ఒక్క సీటు మాత్రమే కేటాయించాయని, కాంగ్రెస్, టీడీపీ పార్టీలు ఒక్క సీటు కూడా ఆర్యవైశ్యులకు కేటాయించలేదన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని ఆర్యవైశ్యుల్లోని పేదవారికి అందించాలన్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో చాగంటి కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వాసవిమాత జీవిత చరిత్రపై జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆర్యవైశ్యులు తరలిరావాలని కోరారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య అగ్రనేత కొణిజేటి రోశయ్య, టీజీ వెంకటేశ్‌లు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి దైవాదీనం, ఎల్‌వీ కుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ పబ్బా చంద్రశేఖర్, సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ చిన్నం వేణు, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి రాము, శ్రీనివాస్, బండారు కోటయ్య, కోటగిరి రామకృష్ణ తదితరులున్నారు.

నీటి విడుదలకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

మిర్యాలగూడ : ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటిని విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటి మట్టం ఉన్నప్పటికీ దిగువకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. కృష్ణాబోర్డుపై ప్రభుత్వం ఒత్తిడి తేవాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి నీరు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ నాయకత్వ పురస్కార్ అవార్డు ఎందుకు ఇచ్చారో.. వ్యవసాయ కౌన్సిల్ సమాధానం చెప్పాలన్నారు. గిట్టుబాటు ధర కోసం రైతులు ఉద్యమాలు చేస్తుంటే.. రైతులకు సీఎం కేసీఆర్ బేడీలు వేశారని వివరించారు. సమావేశంలో పాదూరి శశిధర్‌రెడ్డి, మల్లు గౌతమ్‌రెడ్డి, మహ్మద్ బిన్ సయ్యద్, పరుశురాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఆదర్శ భావాలను అలవాటు చేసుకోవాలి

- నెహ్రూ యువకేంద్రం జాతీయ ప్రధాన కార్యదర్శి పేరాల చంద్రశేఖర్



వార్షిక వేడుకల్లో మాట్లాడుతున్న చంద్రశేఖర్

మర్రిగూడ (మునుగోడు) : ప్రతి విద్యార్థి తన బాల్యదశ నుంచే ఆదర్శ భావాలను అలవాటు చేసుకోవాలని నెహ్రూ యువకేంద్రం జాతీయ ప్రధాన కార్యదర్శి పేరాల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామభారతి 10 వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతి మహనీయుడు నిరుపేద కుటుంబంలోనే పుట్టినవారేనన్నారు. వారిని అందరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల చదువుల్లో రాణించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో విద్యలో అనేక మార్పులు తీసుకురావడంతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. గ్రామభారతి అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సూదిని సంబాద్రిరెడ్డి, పాల్వాయి సత్యనారాయణరెడ్డి, పాల్వాయి జగత్‌రెడ్డి, పాల్వాయి విద్యాసాగర్‌రెడ్డి, బోనగిరి హరికిషన్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కొండల్‌రెడ్డి, మిర్యాల రఘురాములు, నల్ల పాండు, బాలస్వామి, విద్యార్థులు, స్థానికులు తదితరులు ఉన్నారు.



ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> **తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.**



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు

- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు..

ముందంజలో ఉన్నవి

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు 85,42,213



మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.

ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం-రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.

వెండితెర



నవ్య నేనే రాజు నేనే మంత్రి
కిశోర్ గౌతమ్‌నంద
తేజామూవీమ్యాక్స్ జయ జానకి నాయక
అలంకార్ ఆనందోబ్రహ్మ
వీఆర్‌డీఆర్ సినిమాస్(తిరుమల) – పిదా
షో టైమింగ్ : ఉ–11.30, మ–2.30 సా–6.30, రాత్రి–9.30 గంటలకు..

వినూత్న నిరసన

ఆత్మకూర్(ఎస్) : గ్రామంలోని వీధుల న్నీ బురదమయంగా మారాయని.. ఎవ రూ పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ మండలంలోని పాతసూర్యాపేట ఆవా సం కొత్తతండాకు చెందిన చెందిన మహి ళలు ఆదివారం వీధుల్లో వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి చినుకు లకు చిత్తడిగా మారుతున్నాయని వాపో యారు. కార్యక్రమంలో రమేష్‌నాయక్, లక్ష్మానాయక్, మంగునాయక్, విజయా రెడ్డి, కమలమ్మ, పద్మ, పార్వతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బురదమయంగా ఉన్న ఓ వీధిలో వరినాటు వేస్తున్న మహిళలు

కౌన్సిలర్ నిమ్మల వెంకన్నకు మాతృ వియోగం



జానకమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట క్రైం : పట్టణంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ నిమ్మల వెంకన్న తల్లి జానకమ్మ (81) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం కన్నుమూసింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వెంటనే వెంకన్న ఆయన నివాసానికి చేరుకొని జాన కమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వెంకన్న కుటుంబాన్ని ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పటేల్‌రమేష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,జు ట్టుకొండ సత్యనారాయణ, మార్కెట్ చైర్మన్ వైవీ, గండూరి ప్రకాష్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు ఎండీ.ఎజాజ్, డేగల రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్‌సిబ్బంది, వెలుగు వెంకన్న, వల్దాసు దేవేందర్, ధారోజు జానికి రాములు, లింగయ్య తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు

రాజీవ్ సేవలు మరువలేనివి



సూర్యాపేటలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పండ్లు పంపిణీ చేస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకులు

తాళ్లగడ్డ : దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయసా ధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చకిలం రాజేశ్వరరావు, గోపగాని వెంకట్ నారాయణగౌడ్, బైరు వెంకన్నగౌడ్ అన్నారు. రాజీవ్‌గాంధీ 73వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని రాజీవ్‌పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివన్నారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్‌రహీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు ఎండీ షాహినిబేగం, అంజద్‌అలీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.వేణుగోపాల్, బొల్లె జానయ్య, షేక్ జహీర్, సురేష్, సాజిద్, నరేందర్‌నాయుడు

ఏరియా ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్థానిక ఏరియాస్ప త్రిలో రోగులకు, పేద ప్రజలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చకిలం రాజేశ్వరరావు, బైరు వెంక న్నగౌడ్, అబ్దుల్ రహీం, జొన్న పాల ఎల్లయ్య, షాహినాబేగం, అంజద్‌అలీ, ఈద ప్రవీణ్, కోడి కృష్ణయా దవ్, చెరుకు మనికుమార్, బైరు సాయి, నిఖిల్, సురేష్, సత్యనారాయణ, శైలేందర్, బోస్, నాగరాజు, రాజేష్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ మండలం దూపహాడ్‌లో..

చివ్వెంల : మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, నాయకులు రమేష్, సుధాకర్‌రెడ్డి, లాల్‌మహ్మద్, ధరావత్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని దూపహాడ్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూముల భుజంగరావు, అడ్డి శ్రీనివాస్, కేశ వులు, జనార్దన్, పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, సైదులు, మట్టయ్య, భాస్కర్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ మీలా సావిత్రమ్మ కన్నుమూత

సూర్యాపేట / సూర్యాపేట క్రైం : సూర్యాపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మీలా సావిత్రమ్మ (78) కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతుంది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయిస్తుండగా ఆదివారం తెల్లవారు జామున కన్ను మూసింది. ఈమె మున్సిపల్‌కౌన్సిల ర్‌గా, భానుపురి సూపర్ బజార్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. వేంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.2లక్షలతో రథం చేయించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పటేల్ రమేష్‌రెడ్డి, బండపల్లి పాండురంగాచారి, గరినె కోటేశ్వర్‌రావు, తోట శ్యాంప్రసాద్, వనమా వెంకట్రామ య్య, యామా దయాకర్‌లు ఆమె మృతదే హాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వీఆర్‌ఏ మృతి

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని కోటపహాడ్ వీఆర్‌ఏ కాశబోయిన చక్రం (70) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ వెంకటే శ్వర్లు వెంటనే వీఆర్వో మల్లయ్య ద్వారా అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం నుంచి అందించే రూ.10వేల తక్షణ సాయాన్ని చక్రం భార్య సావిత్రమ్మకు అందించారు. చక్రం మృతి పట్ల మండల వీఆర్‌ఏలు తమ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ వంగేటి శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్‌ఏలు పల్లెల హుస్సేన్, ఎస్‌కే.మల్సూర్, డి.వీరయ్య, సయ్యద్, మైబెల్లి, యాకుబ్, నాగయ్య, నన్నెసాబ్ తదితరులు ఉన్నారు.

Zone Guide

నేడు మంత్రి జగదీశ్‌రెడ్డి రాక

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని లింగాల గ్రామంలో సోమ వారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్‌ఎస్ పార్టీలో చేరనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు అధికసంఖ్యలో హాజరు కావాలన్నారు.

23న మాదిగ విద్యార్థి మహాగర్జన



సూర్యాపేట : ఈ నెల 23న హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎంఎస్‌ఎఫ్ నాయకులు ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట ఎంఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఇన్ చార్జి కస్తాల జాషువా, వెంకటేష్, రాము, వేణు, క్రాంతి, సాయి, శశి, శివ, వంశీ, వర్షి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా బండి సైదులు



పెన్‌పహాడ్ : టీఎన్‌సీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండి సైదులుగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా బండి సైదులు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్వ్యూ



పేరు : దయానందరాణి
అంశం : భూపంపిణీ
హోదా : ఎస్సీ అభివృద్ధి జిల్లా అధికారి

దురాజ్‌పల్లి : అర్హులైన దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి దయానందరాణి పేర్కొన్నారు. ఆదివారం ఆమె సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న : జిల్లాలో భూపంపిణీ పథకం కొనసాగుతుందా?

జవాబు : జిల్లాలో భూమిలేని పేద దళిత కుటుంబాలకు అందించే మూడె ఎకరాల భూపంపిణీ పథకం కొనసాగుతోంది.

ప్రశ్న :: ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధిదారులకు భూ పంపిణీ చేశారు?

జవాబు : 2014లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 46 మంది లబ్ధిదారులకు 128.35 ఎకరాల భూమిని పంపిణీ చేశాము. 2014–15లో 11మంది, 2017–18లో 35 మంది లబ్ధిదారులకు భూపంపిణీ చేశాం.

ప్రశ్న : 2017–18 సంవత్సరంలో లక్ష్యం ఎంత?

జవాబు : 2017–18 సంవత్సరంలో 448 ఎకరాల భూమిని కొనాల్సి ఉంది. ఇందుకు గాను రూ.30.80కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఇప్పటి వరకు 87.35 ఎకరాల భూమిని కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించాం.

ప్రశ్న : భూమిని ఎలా కొనుగోలు చేస్తున్నారు?

జవాబు : భూమి స్వభావాన్ని బ ఎకరాకు రూ.2లక్షల నుంచిక్షల వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నాం.

సాక్షి
సోమవారం | ఆగస్టు | 21 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ Admissions: TS ICET - 2017 Spot Admissions from 22nd August
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.
తెల్ల రక్తకణాలు / ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్ i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్ ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్ iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్ iv) గాయాలను మాన్పడం
v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.
శరీర భాగాలు / అధ్యయనం
A) హృదయం i) ప్రినాలజీ
B) మెదడు ii) నెఫ్రాలజీ
C) కాలేయం iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు iv) పల్మనాలజీ
v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రిడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet


13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది



చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు




మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



బోనమెత్తిన తాళ్లగడ్డ

- ఇంద్రవెల్లి ముత్యాలమ్మకు బోనాలు, చీరల సమర్పణ
- భారీగా తరలివచ్చిన భక్తులు
- అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు





అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

సూర్యాపేట :

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఆదివారం భక్తిభావం వెల్లివిరిసింది. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ (బోనాలు) పండుగను స్థానికులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు నైవేద్యం వండుకుని బోనాలు ఎత్తుకుని డప్పు వాయిద్యాల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు

కౌన్సిలర్ బైరు దుర్గయ్యగౌడ్ నివాసంలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ముందుగా బోనాన్ని ఎత్తారు. అక్కడి నుంచి బయలుదేరి నేరుగా ఇంద్రవెల్లిముత్యాలమ్మ దేవాలయానికి బోనంతో చేరుకొని పట్టువస్త్రాలు, బోనాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్‌వైవి, గండూరి ప్రకాష్, కట్క్యూరి గన్నారెడ్డి, శనగాని రాంబాబుగౌడ్, కక్కిరేణి నాగయ్యగౌడ్, ఉప్పల ఆనంద్, తూడి నర్సింహారావు, పల్స వెంకన్నగౌడ్, అప్పారావు, టైసన్ శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, గోపగాని వెంకట్ నారాయణగౌడ్, బైరు వెంకన్నగౌడ్, కక్కిరేణి సత్యనారాయణగౌడ్, షేక్ జహీర్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



బోనంతో చిన్నారి



పూజలు చేస్తున్న మహిళలు

కౌన్సిలర్ బైరు దుర్గయ్యగౌడ్ నివాసంలో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి



ఇంద్రవెల్లిముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న డీఎస్పీ సునితామోహన్





ప్రత్యేక పూజలు చేస్తున్న యువతులు, మహిళలు

మేళ్లచెర్వులో ప్రభబండ్ల ప్రదర్శన



- అమ్మ వారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు
- జాతరలో అలరించిన ప్రభబండ్ల ప్రదర్శన
- జనసంద్రమైన హుజూర్‌నగర్



మహాలక్ష్మమ్మ తల్లికి పూజలు చేస్తున్న మహిళలు

ఘనంగా ముత్యాలమ్మ జాతర

హుజూర్‌నగర్ : పట్టణంలో ప్రతి ఏడాది శ్రావణమాసంలో రెండురోజులపాటు జరుపుకునే ముత్యాలమ్మ జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక పోచమ్మ చెరువు సమీపంలోని పెద్ద ముత్యాలమ్మ దేవాలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలతో దర్శనం చేసుకున్నారు. ఆలయం వద్ద కోళ్లు, గొర్రెపొట్టేళ్లను బలిచ్చి మొక్కులను తీర్చుకున్నారు. మహిళలు అమ్మవారికి చీరలు, గాజులు, పసుపు కుంకుమ, పూలు సమర్పించా రు. సాయంత్రం ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లపై ప్రభ బండ్లు కట్టి, బాజాభజంత్రీలు, డప్పువాయిద్యాల నడుమ యువకులు నృత్యం చేస్తూ భారీ ఊరేగింపుతో ఆలయం వద్దకు చేరుకున్నారు. ప్రభ బండ్ల ప్రదక్షిణలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా నగరపంచాయితీ చైర్మన్ జక్కుల వెంకయ్య, వైస్‌చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ వి.గోపయ్య, కౌన్సిలర్ల తోపాటు టీఆర్ఎస్ యువజన విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సీఐ వి.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్ఐలతో పాటు 100 మంది ప్రత్యేక సిబ్బంది పర్యవేక్షించారు.

తమిళ వాసుల పులిహోర పంపిణీ..

ముత్యాలమ్మ జాతర సందర్భంగా తమిళనాడుకు చెందిన ముత్యాలమ్మ భక్తుడు మామిడిచంద్రన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం స్థానిక దేవాలయం వద్ద భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో తమిళ భక్తులు జయ, చల్లమ్మ, రాజు, రవి,సెల్వి,ఫనీర్, నారాయణ, శివప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ ఆలయంలో..



మేళ్లచెర్వులో వైఎస్సార్‌సీపీ నేతల ప్రభబండి

పెరిగిన 'మూసీ' ప్రవాహం


అర్వపల్లి (తుంగతుర్తి) : హైదరాబాద్‌తో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మూసీకి భారీగా వరద చేరుతోంది. దీంతో అర్వపల్లి మండలం జాజిరెడ్డిగూడెం శివారులోని మూసీనదికి శనివారం రాత్రి నుంచి వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద మూసీ ప్రాజెక్టులోకి వెళుతుంది. వరదతో జాజిరెడ్డిగూడెం-వంగమర్తి మధ్య నదిలో ప్రజల రాకపోకలకు కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



మూసీ నుంచి నడిచి వెళుతున్న బాటసారులు



జాజిరెడ్డిగూడెం శివారులో ప్రవహిస్తున్న మూసీనది





హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలం రాయినిగూడెం 5వ వార్డు లోని పలు ప్రధాన వీధులు బురదమయంగా మారి పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. నడిచి వెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బంది గా ఉంది. ఫొటో పంపినవారు : బి.జయరాజు, రాయినిగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

ప్రమాదాల స్పాట్.. చిల్లేపల్లి

అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నా.. పట్టించుకున్న పాపానపోవడంతో లేదు. దీంతో ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే ప్రయాణికులకు దినదిన గండంగా మారింది. - నేరేడుచర్ల

- కూలిన రెయిలింగ్..
- లోయలో పడుతున్న వాహనదారులు
- ఇప్పటికే ఇద్దరి దుర్మరణం
- పట్టించుకోని అధికారులు

మండలంలోని చిల్లేపల్లి చెరువు అలుగు వద్ద నేరేడుచర్ల – మిర్యాలగూడ వెళ్లే రోడ్డుపై ఉన్న వంతెన రెయిలింగ్ కూలిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రతినిత్యం ఈరోడ్డుపై నుంచి వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూడేళ్ల క్రితం వంతెనపైన ఉన్న రెయిలింగ్‌ను భారీ వాహనం ఢీకొట్టి లోయలో పడిపోయింది. అప్పటి నుంచి ఆర్ అండ్ బీ అధికారులు రెయిలింగ్ నిర్మించకుండా వదిలేశారు. దీనికితోడు వంతెన వద్ద రోడ్డు మూలము లపు ఉంది. దీంతో ప్రమాదాల స్పాట్‌గా ఈ వంతెన మారిపోయింది.



లోయలో పడిన వాహనాన్ని బయటకు తీస్తున్న దృశ్యం

మచ్చుకు కొన్ని..

2014లో దిర్శించర్లకు చెందిన పగిడి బాలకృష్ణ మిర్యాలగూడెంకు బైక్‌పై వెళుతూ ఈవంతెన వద్ద లోయలో పడి మృతి చెందాడు. గత వారం రోజుల క్రితం బొలేరో వాహనం అదుపుతప్పి రెయిలింగ్ పైనుంచి కింద పడిపోయిందద్దివే కాక లెక్కకు మించి ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు వంతెనకు రెయిలింగ్ పునరుద్ధరించకపోవడంతోపాటు సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేయడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తమ కుటుంబ సభ్యులను కోల్పోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ప్రయాణీకులు కోరుతున్నారు.

సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తాం

కోదాడ నుంచి జడ్చర్ల వరకు నాలుగు లేన్ల రహదారి మంజూరైంది. త్వరలో ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు. అప్పటి వరకు ప్రమాదాలు జరుగకుండా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు రక్షణ చర్యలు చేపడుతాం.

- దుర్గాప్రసాద్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

న్యూస్ బాక్స్

బూరుగడ్డ ఆలయంలో జేసీ పూజలు



జేసీకి స్వాగతం పలుకుతున్న ఈఓ, ధర్మకర్తలు

హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలోని శ్రీ శాల మ్రీకంద ఆదివరహాలక్ష్మీ నరసింహా వేణుగోపాలస్వామివారి ఆలయం, గోపాలపురంలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ పూజారి హరీష్ కుమారాచార్యులు, ఈఓ లక్ష్మణరావు, ధర్మకర్తలు యరగాని రామస్వామిగౌడ్, రాగం లింగయ్య, యరగాని పూర్ణలు జేసీకి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి శేషవస్త్రాలు జేసీకి బహుకరించి శాలువ పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్, నీటి సంఘాల చైర్మన్ గూడెపు శ్రీనివాస్, ఆర్ఐ నర్సయ్య, వీఆర్‌ఓ వీరస్వామి, వీఆర్‌ఏ నవత పాల్గొన్నారు.

రోడ్డును నిర్మించరూ..!



గరిడేపల్లి : మండలం లోని సర్వారం– లింగగిరి వంతెన కోసం నిర్మించిన డైవర్షన్ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయింది. దీంతో సర్వారం నుంచి హుజూర్‌నగర్ వెళ్లే ప్రజలు, ప్రయాణీకులు కీతవారిగూడెం మీదుగా హుజూర్‌నగర్‌కి వెళ్లాల్సి వస్తుంది. స్కూల్ బస్సులు, ఆటోలు కూడా నడపటం లేదు. అధికారులు స్పందించి తక్షణమే డైవర్షన్ రోడ్డు పునరుద్ధరించి, ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి





హుజూర్‌నగర్ : రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు   నేరేడుచర్లలో..

హుజూర్‌నగర్ : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 83వ జయంతి వేడుకలను ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన రహదారి డివైడర్‌పై గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, నాయకులు బి.రామారావు, కుక్కడపు మహేష్‌గౌడ్, గంగసాని యల్లారెడ్డి, సైదులునాయక్, గురవయ్యగౌడ్, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె.సైదా, కె.యోహాన్, మైలా నాగిరెడ్డి, శ్రీనివాస్.పాల్గొన్నారు.

గరిడేపల్లి : గరిడేపల్లిలో రాజీవ్‌గాంధీ జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో మండల అధ్యక్షుడు గుమ్మడెల్లి అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజగౌడ్, యడవెల్లి చిలకారెడ్డి, మామిడి భాస్కర్‌గౌడ్, యాల్లాపుల శ్రీనివాస్, హుస్సేన్, లింగరాజు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను నేరేడుచర్లలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్లలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వలంశెట్ల లచ్చయ్య, మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, జెడ్పీటీసీ భూక్యా లక్ష్మీగోపాల్, ఉపసర్పంచ్ కుంకు శ్రీను, నాయకులు పోరెడ్డి వెంకటరమణరెడ్డి, భాషా, ఖాదర్‌ఖాన్, అనంతు శ్రీలత శ్రీనివాస్, కొడిద విశ్వనాథం, బచ్చలకూరి ఆశీర్వాదం, కొణతం చిన్న సీతరాంరెడ్డి, వలంశెట్ల కృష్ణయ్య, కర్రి సూరిబాబు, నక్కా రమాదేవి, వై.నర్సిరెడ్డి, వి. శేఖర్, ఎ.వెంకటేశ్వర్లు, ఆర్.అజయ్‌కుమార్, మచ్చ శ్రీను, ఇంజమూరి శ్రీను, సైదానాయక్, పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కంపచెట్లు తొలగించాలి



గరిడేపల్లి : గరిడేపల్లి నుంచి సర్వారం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో కంపచెట్లు విపరీతంగా పెరిగాయి. దీంతో ప్రజలు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కంపచెట్లు తొలగించాలి. ప్రమాదాలు జరగకుండా చూడాలి.

- పెండెం సైదులు, సర్వారం

రైతులకు అవగాహన కల్పించాలి



గరిడేపల్లి : ఫసల్ బీమాపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. ఫసల్‌బీమా యోజన పథకం గడవుతేదీని ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు పొడిగించింది. పథకం ప్రయోజనాలు, చెల్లింపులపై పూర్తి అవగాహన రైతులకు కల్పించాలి. రైతులు బీమా ప్రీమియం చెల్లించేలా చైతన్య పరచాలి.

- రాగిరెడ్డి చంద్రారెడ్డి, రైతు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



సాయిబాబా: నేనే రాజు నేనే మంత్రి
సెల్: 9848698465
శ్రీనివాస : జయ జానకి నాయక
సెల్: 08683-241083

12



మన హుజూర్‌నగర్

సాక్షి సూర్యాపేట

సోమవారం । ఆగస్టు । 21 । 2017



గది శిథిలం.. విద్యార్థులు పదిలమేనా..?

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 5 తరగతి గదులు శిథిలావస్థకు చేరి వర్షం వస్తే కురుస్తున్నాయి. విధి లేని పరిస్థితుల్లో ఈ గదుల్లోనే విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుండటం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ

హుజూర్‌నగర్ రూరల్ :

మండలంలోని బూరుగడ్డ, కరక్కాయలగూడెంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. బూరుగడ్డలోని ముత్యాలమ్మ (ముసలి, వయస్సు), అంకమ్మ, కనకదుర్గ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు, మొక్కులు సమర్పించారు. జేసీ సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత గ్రామంలో ప్రభ బండ్లను డప్పు చప్పుళ్లు, మేళతాళాలతో ఊరేగించారు. ఊరేగింపులో మహిళల పూనకాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు రాధిక అరుణ్ కుమార్, దొంగరి అరుణ సత్యనారాయణ, గూడెపు శ్రీను, యరగాని రామస్వామిగౌడ్, రాగం లింగయ్య, యరగాని పూర్ణ, కిరణ్, రమేష్, గోవింద్, నాగరాజు, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో పూజల్లో జేసీ దంపతులు



హుజూర్‌నగర్ రూరల్ : ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న మహిళలు



హుజూర్‌నగర్ : బోనాలతో వస్తున్న యువతులు



హుజూర్‌నగర్ : ప్రభ బండి ప్రారంభిస్తున్న శంకరమ్మ

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకటాయపాలెంలో శ్రావణమాసం చివరి ఆదివారం ముత్యాలమ్మ దేవతకు బోనాలతో జాతర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపెద్దలు, మహిళలు బోనాలు ఎత్తుకొని కోళ్లు, మేకలు, గొర్రె పొట్టేళ్లతో ఊరేగింపుగా ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకున్నారు. దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి అమ్మ వారికి మొక్కుబడులు చెల్లించి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.





హుజూర్‌నగర్ : బోనమెత్తిన హిజ్రాలు

ఊరంతా వనభోజనాలు

మేళ్లచెరువు : చింతలపాలెం గ్రామస్తులు ఆదివారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సమేతంగా తమ పొలాలకు వెళ్లి అక్కడ అడవి దేవతలను భక్తి శ్రద్ధతో పూజించి, పొంగళ్లు నిర్వహించారు. అనంతరం దేవతలకు యాటపోతులను బలి చ్చి మొక్కులు తీర్చుకొని సామూహిక భోజనాలు చేశారు.



మఠంపల్లి : వెంకటాయపాలెంలో ..

Zone Guide

బీజేపీ మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



నియామకపత్రం అందజేస్తున్న భాగ్యరెడ్డి

నేరేడుచర్ల : బీజేపీ పాలకీడు మండల అధ్యక్షుడిగా జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు శ్రీకొత్తూరు వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, హుజుర్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి బొబ్బా భాగ్యరెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పాలకీడులో వారు వెంకటేశ్వర్లుకు నియామకపత్రం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరినాయక్, చిన్నపల్లి శ్రీను, వీరబాబు, రాజు, ఉపేంద్రచారి, రఘు, నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీకాంత్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో రుద్రాభిషేకం

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డ శివాలయంలో సోమవారం రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రవీంద్ర శర్మ ఆదివారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

ఇంటర్వ్యూ

పేరు : పి.యాదగిరి
అంశం : నిత్య పూజలు
హోదా : ఈఓ, తహసీల్దార్, మట్టపల్లి



మఠంపల్లి :

ప్రశ్న : మట్టపల్లి దేవస్థానానికి ఇన్‌చార్జి ఈఓగా ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు ?

జవాబు : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు నిత్య పూజలు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న : నిత్యపూజల వివరాలు, తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జవాబు: మండల తహసీల్దార్‌గా అనేక సమస్యలతో బిజీగా ఉంటున్నప్పటికీ అర్చకులు, దేవస్థానం పాలకవర్గం సహకారంతో ప్రతినిత్యం తెల్లవారుజామున పంచామృతాభిషేకం, హోమం, ఉదయం 7.30 గంటలకు, మధ్యాహ్నం, 12.30 గంటలకు, రాత్రి 7.30 గంటలకు మహానివేదనతోపాటు ఆర్జిత సేవలు భక్తులకు అందిస్తున్నాం.

ప్రశ్న : దేవస్థానం అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళికలేమిటి?

జవాబు : మట్టపల్లి వద్ద కృష్ణానదిపై రెండు తెలుగు రాష్ట్రాలకు అనుసందానంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పూర్తికావచ్చింది. మరి కొద్దికాలంలో భక్తుల తాకిడి విపరీతంగా పెరిగే ఆస్కారం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, ఉన్నతాధికారులు, పాలకవర్గం, అర్చకుల సహకారంతో నిత్యపూజలు, భక్తులకు పెంచేందుకు కృషి చేస్తున్నాం. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.

ప్రశ్న : కృష్ణానదిలో పుణ్యస్నానాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు ?

జవాబు : మట్టపల్లి వద్ద పులిచింతల ముంపులో భాగంగా కృష్ణానది నీటి ప్రవాహం పెరిగే ఆస్కారం ఉంది. దానిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు పైభాగంలో పుణ్య స్నానాలకు పైపులైన్ల ద్వారా ఏర్పాట్లు చేస్తున్నాం.

హలో సాక్షి..

కోదాడ 97053 46214,
కోదాడ అర్బన్ 90102 01870,
చిలుకూరు 97053 46211,
నడిగూడెం 97053 46210,
మునగాల 97053 46213,
మోతె 90101 33006





కోదాడ : పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో బొమ్మరిల్లు అపార్టుమెంట్ సమీపంలో రోడ్డుపై నీరు నిలిచి నడవడానికి తీవ్ర ఇబ్బందిగా ఉంది. మరమ్మతులు చేయాలి.


ఫొటో పంపినవారు : నజీర్, శ్రీనివాసనగర్, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

కూలీలు కావలెను



ఆయకట్టు ఏరియా రైతాంగాన్ని కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. నాటు వేయాలన్నా.. కలుపు తీయాలన్నా వ్యవసాయ కూలీలు తప్పనిసరి. అయితే గ్రామాల్లో చాలా మంది ఇతర ఉపాధిపై ఆధారపడుతున్నారు. ఉన్న కొద్దిపాటి కూలీలు నాన్‌ఆయకట్టు ఏరియాల్లో పనులకు వెళ్తున్నారు. దీంతో ఆయకట్టు రైతులకు సకాలంలో కూలీలు దొరకక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

- ఆయకట్టులో వ్యవసాయ కూలీల కొరత
- రూ.300 ఇచ్చినా దొరకని వైనం
- కూలికి రావడానికి ఆసక్తి చూపని మహిళలు

మునగాల : మండల పరిధిలోని ఈయేడు సకాలంలో వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు ఆశించిన స్థాయికి పెరిగాయి. దీనికి తోడు ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తోంది. దీంతో బోర్లు, బావులు, కుంటలు, చెరువుల కింద ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరిసాగు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. నాట్లు వేసేందుకు గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడింది. ఆయకట్టు కూలీలు సైతం నాన్‌ఆయకట్టులో మెట్ట పంటలైన పత్తి, కంది, పెసర పంటలు పూర్తిస్థాయిలో సాగుచేయడంతో ఆయా పైర్లలో కలుపు తీసేందుకు కూలీలు వెళుతున్నారు. మరికొంత మంది వ్యవసాయ పనులకు వెళ్లేందుకు నిరాసక్తత చూపుతున్నారు. దీంతో నాటుకు అదును దాటుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్న కొద్దిపాటి కూలీలకు రోజుకు రూ.300 ఇచ్చి పనులకు తీసుకెళ్తున్నారు. దీంతో రైతులకు ఈ యేడాది వ్యవసాయానికి పెట్టుబడి తడిసి మోపెడయ్యేలా ఉంది.

కూలీల కొరత తీవ్రంగా ఉంది



ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కూలీల కొరత తీవ్రంగా ఉంది. కూలీలు దొరకక నాట్లు వేయలేకపోతున్నాం. కొంత మంది కూలీలు కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక కూలీ డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి ఇదే విధంగా ఉంటే ముమ్మందు వ్యవసాయం చేయడం సాధ్యం కాదు.

-దేవరం శ్రీనివాసరెడ్డి, రైతు, మునగాల

న్యూస్ బాక్స్

పేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

కోదాడ : పేద విద్యార్థుల ను ప్రోత్సహించి వారి ఉన్నతులను చేయడమే తమ లక్ష్యమని అమృతరామనుజారావు ట్రస్ట్ నిర్వాహకులు కొండపల్లి శేషప్రసాదరావు అన్నారు. ఆదివారం పట్టణం లోని కాశీనాథం ఫంక్షన్‌హాల్‌లో పేద విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసే సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాలు 10వ, ఇంటర్, డిగ్రీలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా నగదును అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో పోతుగంటి నాగేశ్వరావు, నాగబండి శ్రీనివాసరావు, వడ్డేపల్లి శ్రీనివాసరావు, శ్రీధర్‌రావు, శివరామ్, గోపి, రామానుజరావు, రంగానాథ్, శ్రీవాత్సవ్, రంగారావు పాల్గొన్నారు.



పురస్కారాలు అందజేస్తున్న నిర్వాహకులు

చదువుతోనే అసమానతలు తొలగుతాయి

కోదాడ అర్బన్ : సమాజంలో అసమానతలు రూపుమాపాలంటే చదువుతోనే సాధ్యమవుతుందని కోదాడ రూరల్ సీఐ జి.రవి అన్నారు. రూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఆదివారం మాదిగ అభివృద్ధి సేవా సమితి ఆధ్వర్యంలో అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్, గుండెపంగు రమేష్, గంధం పాండు, కర్ల కాంతారావు, గంధం శ్రీను, వంగాల పిచ్చయ్య, సుబ్బారావు, నాగరాజు, వెంకటనారాయణ, గోపి, రాజు, శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.



సీఐని అభినందిస్తున్న సేవా సమితి సభ్యులు

మాధవరం సర్పంచ్‌కు తీవ్ర అస్వస్థత

మునగాల : మాధవరం సర్పంచ్ మేడం కాశయ్య గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాశయ్య కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు.

బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని అన్ని పోలింగ్ బూత్ కమిటీలను నియమించి బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి భిక్షం కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలో జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు, ఇతర వర్గాల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు బూత్ కమిటీల నాయకులు కృషి చేయాలని కోరారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, జిల్లా ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ, నాయకులు కర్నాటి కిషన్, యాదా రమేష్, ముదిరెడ్డి కౌసల్య, బిట్టు నాగరాజు, చారి, అక్కిరాజు యశ్వంత్, కారుమంచి రామకోటి, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మోతె : బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గుర్రం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జీడి భిక్షం, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కర్నాటి కిషన్, అసంబ్లీ కన్వీనర్ యాదా రమేష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, నాయకులు నల్లగట్టు ఉపేందర్, పోతుల వీరచంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ నవిల వెంకన్న, రాఘవరెడ్డి, కొడిపె చిన వెంకన్న, పూర్ణాచారి, మంద వీరబాబు, కొటిక శ్రీను, మంద ఉపేందర్ పాల్గొన్నారు.



మోతె : సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

గాలి రమేష్ నాయుడుకి ఘన నివాళి

కోదాడ : కోదాడకు చెందిన దివంగత యువజన కాంగ్రెస్ నాయకుడు గాలి రమేష్‌నాయుడు 28వ వర్ధంతిని ఆయన మిత్రబృందం ఆదివారం బాలాజీనగర్‌లోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వసతిగృహ విద్యార్థులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాసనాయుడు, సీతారాంసింగ్, భూక్యా రవినాయక్, రాజునాయక్, పచ్చిపాల రామకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

గ్రామ శివారుకు తరలించాలి



మునగాల : మండల కేంద్రంలో మద్యం దుకాణం నిర్వహిస్తుండడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంది. దుకాణం ఎదుట వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడం వల్ల నిత్యం రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. అందువల్ల మద్యం దుకాణాన్ని గ్రామశివారులోకి మార్చాలి.

-కుప్పిరెడ్డి లక్ష్మారెడ్డి, మునగాల

విద్యుత్ దీపాలు వేయాలి



మునగాల : మండల కేంద్రంలోని జాతీయ రహదారికి పక్కన ఉన్న సర్వీసు రోడ్డుపై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు చాల వరకు వెలగడం లేదు. రాత్రివేళల్లో చీకట్లో పయనించాల్సి వస్తుంది. తక్షణమే జీఎమ్మార్ సిబ్బంది స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

-గండు అంజయ్య, మునగాల

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



న్యూస్‌బాక్స్

ముకుందాపురంలో గుర్తుతెలియని గేదెలు

మునగాల : గత రెండు నెలల క్రితం ఐదు గుర్తు తెలియరి గేదెలు వచ్చాయని ముకుందాపురం సర్పంచ్ దాసరాజు రాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల క్రితం ఓ రైతు పెసరచేనులో మేస్తున్న గేదెలను గ్రామపంచాయతీ బందిల దొడ్డిలో ఉంచామని పేర్కొన్నారు. వారం రోజుల పాటు ఉంచినప్పటికీ గేదేల యజమానులు రాకపోవడంతో సదరు గేదేలను వదలివేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తిరిగి అవి గ్రామంలోనే మకాం వేయడంతో నాటి నుంచి నేటి వరకు గ్రామపంచాయతీ సిబ్బంది ఒకరు గేదేల ఆలనాపాలనా చూస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. వారంలోగా గేదెల యజమానులు రాకపోతే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేలం వేస్తామని పేర్కొన్నారు.

కొక్కిరేణి రోడ్డుకు మరమ్మతులు

మునగాల : మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిర్మించిన వీయూపీ బ్రిడ్జి నుంచి దాదాపు అర కిలోమీటరు వరకు కొందరు ఇరువైపులా ఆక్రమించుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో వర్షపు నీరు పోయే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది రహదారికి ఇరువైపులా ఉన్న మురుగు కాల్వను ఆక్రమణలు తొలగించి మట్టితో చదును చేశారు. దీంతో సమస్య పరిష్కారం అయింది. ఈ సందర్భంగా సర్పంచ్ భీమపంగు అక్కమ్మ మాట్లాడుతూ రోడ్డుపై ఎవరైన మట్టిపోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.

తొలగిన వీధి కుక్కల బెడద

మునగాల : మండల కేంద్రంలో గత కొంత కాలంగా వీధికుక్కల బెడదతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం వాటి బెడదను నివారించేందుకు నడుం బిగించింది. ఇందులో భాగంగా గుంటూరు నుంచి ప్రత్యేకంగా ఓ వ్యక్తిని రప్పించి వీధికుక్కలకు సూది ద్వార విషప్రయోగం చేసి హతమార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమపంగు అక్కమ్మ మాట్లాడుతూ ఆదివారం ఒక్క రోజే గ్రామంలో 150 కుక్కలను హతమార్చినట్లు తెలిపారు. ఇందుకోసం ఒక్కో కుక్కకు రూ.120 ఖర్చు చేసినట్టు పేర్కొన్నారు. సోమవారం కూడా ఈ కార్యక్రమం చేపడతామన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



చిలుకూరు : అగ్రికల్చర్ లీడర్ షిప్ అవార్డు పురస్కారానికి ఎంపికైన సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం చిలుకూరు గ్రంథాలయంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతు బాంధవుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగాణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, మాజీ ఎంపీపీ దొడ్డా సురేష్‌బాబు, ఉప సర్పంచ్ నెల్లూరి నాగేశ్వరరావు, నాయకులు భిక్షం, శ్రీను, వెంకయ్య, రాములు, అచ్చయ్య, రామారావు యాదవ్, సాయి, భిక్షం పాల్గొన్నారు.



వైభవంగా బోనాలు

కోదాడఅర్బన్ : కోదాడ, అనంతగిరి మండలాల్లోని పలు గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో అమ్మ వారి ఆలయానికి వచ్చి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

కోదాడ/ కోదాడ అర్బన్ /మునగాల /నడిగూడెం/ మోతె : దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఆదివారం కోదాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రంగా థియేటర్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ, ఐటీలో విప్లవాత్మక మార్పులను తెచ్చిన ఘనత ఆయనదేనని గుర్తుచేసుకున్నారు. బాలాజీనగర్‌లోని కేఆర్ఆర్ కళాశాలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఆస్పత్రుల్లో, ఆశ్రమాల్లో పండ్లు, బ్రెడ్లు రోగులకు, వృద్ధులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీకి చెందిన జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



కోదాడ : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అంజన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

మునగాల : ప్రజానాట్యమండలి జిల్లా మాజీ అధ్యక్షుడు కామ్రేడ్ కారపోతుల అంజన్న ఆశయ సాధనకు ప్రతి కళాకారుడు కృషి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా మాజీ సహాయ కార్యదర్శి బచ్చలకూరి స్వరాజ్యం కోరారు. కామ్రేడ్ అంజన్న 23వ వర్ధంతి సందర్భంగా మండలంలోని నేలమర్రి అమరవీరుల స్మారక భవనంలో బచ్చలకూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో మాట్లాడారు. 1991లో నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేపట్టిన సాక్షర భారతి ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అంజన్న దాదాపు ఐదువేల మంది కళాకారులను సాక్షరభారతి ఉద్యమంవైపు కదిలించిన ఘనడన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బట్టుపల్లి రంగయ్య, ఎం.గోపయ్య, బి.సుందరయ్య, కె..ఈదయ్య, బి.ఆంజనేయులు, పి.మల్సూర్, కె.గోపయ్య, బి.రామస్వామి, కళాకారులు బి.గోవర్ధన్, మల్సూర్, బి.లక్ష్మయ్య, సీహెచ్.గుర్వయ్య పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

ప్రయత్నమే విజయ రహస్యం

నడిగూడెం : ప్రయత్నమే విజయ రహస్యమని ప్రముఖ మానసిక విశ్లేషకుడు చారుగండ్ల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన విజయీ భవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మ విశ్వాసం, క్రమ శిక్షణ, ఏకాగ్రత, ధైర్యం, లక్ష్యసాధన, స్ఫూర్తి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అభిరుచి అనే అంశంపై పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనె ఇందిర, పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్.మల్లీశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పత్రాలను అందజేస్తున్న సర్పంచ్ ఇందిర

Zone Guide

నేడు మండల పరిషత్‌లో సమావేశం

చిలుకూరు : చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వ్యక్తిగత మరుగుదొడ్లపై మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది, వీఆర్వోలు, కార్యదర్శులు, సంఘం బంధం సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద మండలంలోని ఆయా గ్రామాలకు 2914 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైనట్లుగా పేర్కొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శ్రీనివాస్ శర్మ

నడిగూడెం : నడిగూడెం మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా జె.శ్రీనివాస్ శర్మ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ జక్కంపూడి కార్తీక్ చింతలపాలెం బదిలీపై వెళ్లారు. అలాగే ఇక్కడ ఉప తహసీల్దార్‌గా పనిచేసిన అహ్మద్ షరీఫ్ కోదాడకు బదిలీ అయ్యారు.

నేడు నాలుగు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

చిలుకూరు : మండలంలోని సీతారాంపురం, పాలెఅన్నారం, దూదియాతండ, సీత్లాతండాల్లో సోమవారం పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పశువైద్యాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెంటయ్య ఆదివారం విలేకరులకు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పశువులకు చిక్సిత చేయించుకోవాలని కోరారు.

అనంతగిరి ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

కోదాడఅర్బన్ : అనంతగిరి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా డేగ శ్రీధర్, అధ్యక్షుడిగా నకిరికంటి కరుణాకర్, ఉపాధ్యక్షుడిగా కొలిచలం నరేష్, ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వాచేపల్లి హనుమారెడ్డి, బూర సత్యనారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, కొలిచలం శ్రీనివాస్, నూకపంగు ఈదయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : మల్లెల శ్రీనివాసరావు
అంశం : విద్యుత్ నిర్వహణ
హోదా : ఏఈ కోదాడ రూరల్

కోదాడ :

ప్రశ్న : ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగిస్తున్నారా?

జవాబు : ఆటోమేటిక్ స్టార్టర్‌లను రైతులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. వీటి వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌లపై అధిక ఓల్టేజీ పడి కాలిపోతున్నాయి.

ప్రశ్న : కెపాసీటర్‌లు ఎందుకు పెట్టుకోవాలి?

జవాబు : కెపాసీటర్‌లను రైతులు తమ మోటార్లకు పెట్టుకోవాలి. దానివల్ల లో ఓల్టేజీ సమస్య ఉండదు. మోటార్లు కాలిపోవు.

ప్రశ్న : విద్యుత్ పొదుపుకోసం ఏమి చేయాలి?

జవాబు : గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లల్లో ఎల్‌ఈడీ బల్బులు వాడితే విద్యుత్ ఆదా కావడమే గాక బిల్లులు తక్కువగా వస్తాయి.

ప్రశ్న : 24 నాలుగు గంటల విద్యుత్ ఇస్తున్నారా?

జవాబు : రైతులకు 24 గంటల విద్యుత్‌ను ఇస్తున్నాం. ఇప్పటి వరకు ఎలాంటి సమస్య లేదు. ఆటోమాటిక్ స్టార్టర్‌లను తొలగిస్తే ఇంకా మెరుగైన సేవలందిస్తాం.

ప్రశ్న : అక్రమ కనెక్షన్‌ల నివారణకు ఏమి చేస్తున్నారు?

జవాబు : దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన స్కీం ద్వారా రూ.125 చెల్లిస్తే మీటరు, బోర్డు, బల్బు, ఎంసీబీ, సర్వీస్‌వైర్, ఎర్త్‌పైప్ ఇస్తున్నాం. అక్రమ కనెక్షన్‌లను సక్రమంగా చేసుకోవాలి.





తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆంధ్రా బ్యాంకు సమీపంలో సూర్యాపేట–జనగామ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంత ప్రమాదకరంగా మారింది. రోడ్డు పైనే పెద్ద గుంత ఏర్పడినా ఆర్‌అండ్‌బీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వేగంగా వచ్చిన వాహనాలకు ఈ గుంత కనిపించక పోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

గొర్రెల జాడేది..?

- మండలంలో ప్రారంభం కాని గొర్రెల పంపిణీ
- ఆశగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులు



గొర్రెల మంద

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో యాదవులకు గొర్రెల యూనిట్ల పథకాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టింది. కానీ లబ్ధిదారుల ఎంపిక పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా మండలంలో నేటికీ గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాకపోవడం గమనార్హం. కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న యాదవులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ సబ్సిడీతో అర్హులైన ప్రతి యాదవ కుటుంబానికి 20 గొర్రెలు, 1 గొర్రెపోతు అందిస్తామని చెప్పడంతో యాదవులు రూ.51చెల్లించి సభ్యత్వం పొంది తమ సొసైటీలను ఏర్పాటు చేసుకున్నారు. గొర్రెల యూనిట్ల ఎంపికలో భాగంగా మండలంలోని 9 గ్రామపంచాయతీల్లో ఈటూరులో 134 మందిని, మాచిరెడ్డిపల్లిలో 38, డి.కొత్తపల్లిలో 147, ఫణిగిరిలో113, పస్తాలలో 171, మామిడిపల్లిలో 79, పసునూర్‌లో 56, వర్ధమానుకోటలో 250, నాగారంలో 113 మంది లబ్ధిదారులను ఈ ఏడాది గొర్రెల పంపిణీకి ఎంపిక చేశారు. అనంతరం గొర్రెల పంపిణీ కోసం విడతల వారీగా గ్రామాలను కూడా ఎంపిక చేశారు. గొర్రెల పంపిణీ ఎప్పుడు జరుగుతుందని సంబంధిత అధికారులను యాదవులు సమాచారం కోరగా దసరా, దీపావళి వరకు గొర్రెలు వస్తాయని అధికారులు సెలవిస్తున్నారు. కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న యాదవులకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సకాలంలో చేపట్టాలని వారు కోరుతున్నారు.

గొర్రెలను పంపిణీ చేయాలి



ఇప్పటి వరకు మా ఊళ్లో గొర్రెల పంపిణీ చేయలేదు. 225 మంది సొసైటీలో సభ్యత్వం తీసుకోగా వారిలో 113 మంది పేర్లు లాటరీలో వచ్చాయి. గొర్రెలు ఎప్పుడు వస్తాయని అధికారులను అడిగితే దసరా, దీపావళి వరకు వస్తాయని చెబుతున్నారు. సకాలంలో గొర్రెలను అందించాలి.

– కన్నెబోయిన కొమురయ్య, నాగారం

డీడీలు తీసిన వారికి పంపిణీ చేస్తాం



మండలంలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఆలస్యం ఏమీలేదు. గొర్రెల పంపిణీ కోసం గ్రామాలను ఎంపిక చేశాం. సీరియల్ ప్రకారం ఎంపికచేసిన గ్రామాల్లో డీడీలు తీయమని చెప్పాం. వారు డీడీలు తీసిన వెంటనే గొర్రెలను పంపిణీ చేస్తాం.

– కృష్ణ, ఏడీ, జిల్లా పశువైద్యశాఖ

న్యూస్ బాక్స్

స్థలాలు కేటాయించాలి



మాట్లాడుతున్న దుర్గం ప్రభాకర్

అర్వపల్లి : క్రైస్తవ భవనాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించి నిర్మించాలని పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ కోరారు. ఆదివారం కోమటిపల్లి గ్రామంలోని బేతెస్థ ప్రార్థన మందిరంలో జరిగిన పాస్టర్ల మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాధుల కోసం కూడా స్థలాలు ఇవ్వాలని అన్నారు. చర్చిల నిర్మాణానికి నిధులు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు కేలోతు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దామోదర్‌పాల్, ప్రధాన కార్యదర్శి ఎం.క్రాంతి, బి. ప్రభుదాసు, లూకా, అంజయ్య, డేవిడ్, అబ్రహం పాల్గొన్నారు.

'మందకృష్ణను విమర్శించే స్థాయి లేదు'



మాట్లాడుతున్న రవికుమార్

తుంగతుర్తి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణను విమర్శించే స్థాయి పిడమర్తి రవికి లేదని ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి తడకమల్ల రవికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 23 సంవత్సరాలుగా నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు మల్లేపాక రాంబాబు, శ్రీకాంత్, సాయికిరణ్, వెంకటేశ్, నవీన్, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మండలాన్ని ఆదర్శం చేయాలి



ఉత్తమ అధికారులను సన్మానిస్తున్న ఎంపీపీ మనీషా

అర్వపల్లి : మండలాన్ని జిల్లాలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి అన్ని శాఖల అధికారులు కలిసి కృషి చేయాలని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ కోరారు. మండలానికి చెందిన ఏపీఓ గుండు వెంకన్న, మండల పట్టు ఉద్యానశాఖ అధికారి రంగు ముత్యంరాజు, ఉపాధిహామీ టీఏ చకిలం శేఖర్‌రావు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మిలు జిల్లా ఉత్తమ అధికారులుగా అవార్డులు తీసుకున్న సందర్భంగా వారిని ఆదివారం మండల కేంద్రంలో ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నలుగురికి ఒకేసారి ఉత్తమ అవార్డులు రావడం అదృష్టమన్నారు. అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి మండలాన్ని ఉత్తమ మండలం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. శిరీష, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఏఓ పి. గణేష్, సర్పంచ్‌లు వల్లపు గంగయ్య, బెల్లి సైదులు, మాదగాని నాగమ్మ, ఈసీ వెంకన్న, ఎం. నవీన్‌కుమార్, ఏఈఓలు అశోక్, నవీన్, టీఏలు వీరభద్రాచారి, పీవీరావు, యాదమ్మ, నాగరాజు, కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



తుంగతుర్తి : బోనాలను తీసుకెళ్తున్న మహిళలు

తుంగతుర్తి : వెంపటి గ్రామంలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోనాలను తయారుచేసుకొని డప్పు, చప్పుళ్లతో గ్రామాల్లోని వీధుల గుండా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.



మద్దిరాల : కుక్కడంలో..

మద్దిరాల : కుక్కడం గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలను తయారుచేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ముక్కాల అవిలమల్లు, గ్రామ సర్పంచ్ బానోత్ రంగమ్మ, శ్రీనివాస్, మాన్‌సింగ్, మద్దెల భిక్షపతి, వెంకన్న, వెన్నెమల్ల భాస్కర్, అశోక్, సురేష్, రమేష్, యాకయ్య, మల్లం సాగర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బీటీ రోడ్డుగా మార్చాలి

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం తూర్పుతండాకు బీటీ రోడ్డును నిర్మించాలి. కాసర్లపహాడ్ చెరువు వద్ద నుంచి తండాకు ఉన్న మూడున్నర కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతలుగా మారింది. ఈ దారిలో నడిచి వెళ్లడం కూడా సాధ్యం కాకపోవడంతో పొలాలు, చెల్కల మీదుగా వెళ్తున్నాం. వెంటనే ఈ దారిని బీటీ రోడ్డుగా మార్చాలి.



– కేతావత్ సైదులు, తూర్పుతండా

నడిచి కూడా వెళ్లలేం

అర్వపల్లి : తుంగగూడెం నుంచి కంచుగట్లగూడెంకు వర్షం పడితే నడిచికూడా వెళ్లరాదు. ప్రస్తుతం వస్తున్న వర్షాలతో ఈ రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. అలాగే కంచుగట్లగూడెంలో వీధులు అధ్వానంగా తయారయ్యాయి. తుంగగూడెం నుంచి కంచుగట్లగూడెంకు బీటీ రోడ్డు వేసి వీధులను సీసీ రోడ్లుగా చేయాలి.



– గోసుల సందీప్, తుంగగూడెం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన తుంగతుర్తి

సాక్షి సూర్యాపేట

సోమవారం | ఆగస్టు | 21 | 2017

న్యూస్ బాక్స్

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మృతి



నివాళులర్పిస్తున్న నాయకులు

మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఏలేటి రామక్క కొన్నిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. ఆమె మృత దేహాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య సం దర్శించి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంటా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌కే.ముజీబ్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి వెంకటయ్య, భరత్‌రెడ్డి, ఏలిపెద్ది మల్లారెడ్డి, వాసిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అవార్డుకు సీఎం ఎంపిక పట్ల హర్షం

తుంగతుర్తి : అగ్రికల్చర్ అవార్డుకకు సీఎం కేసీఆర్ ఎంపిక కావడం హర్షణీయమని టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని కొనియడారు. ఆయనతో పాటు టీఆర్ఎస్ నాయకులు దాయం విక్రంరెడ్డి, గుడిపాటి సైదులు, బత్తుల జలేందర్, వెంకటనారాయణ, రాములు, పురుషోత్తమ్ ఉన్నారు.

నూతనకల్ : భారత వ్యవసాయ ఆహార సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అగ్రికల్చర్ లీడర్ షిప్ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కందాల దామోదర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని పరిశీలించిన స్వామినాథన్ కమిటీ సభ్యులు ఆయనను అవార్డుకు ఎంపిక చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎమిలినేటి కృష్ణప్రశాంత్, భూరెడ్డి సంజీవరెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, బద్దం వెంకట్‌రెడ్డి, గోరుగంటి మోహన్‌రావు, తుంగతుర్తి విద్యాసాగర్‌రావు, చురుకంటి చంద్రారెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, బాణాల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

వ్యాధిని నివారించాలి

అర్వపల్లి : తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అర్వపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి టి. మోహన్ కోరారు. ఆదివారం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు టీకాలు వేశారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు వారందరికీ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం. బిచ్చునాయక్, ప్రత్యేక అధికారి శమంతకమణి, వైద్యసిబ్బంది వెంకటరావమ్మ, కె. వీరయ్య, పి. శకుంతల, నాగరాణి, ఊర్మిళ, విజయశాంతి, సరస్వతి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

సాక్షరభారత్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి : సాక్షరభారత్ కేంద్రాలను వయోజనులు సద్వినియోగం చేసుకోవాలని సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ తడకమల్ల సైదులు కోరారు. ఆదివారం మండలంలోని బండరామారం, అన్నారం, తుంగతుర్తి, గానుగుబండ గ్రామాల్లో జరుగుతున్న ఎన్ఐఓఎస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరి, అరుణ, సింగల్‌రావు, కవిత, రేణుక, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగారం : సాక్షరభారత్ కేంద్రాల్లో అభ్యసిస్తున్న అభ్యాసకులకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఎన్ఐఓఎస్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ డి.వీరన్న మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఎన్ఐఓఎస్ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షకు గ్రామంలోని 12 మంది అభ్యాసకులు హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కన్నెబోయిన సావిత్రవెంకటభిక్షం, సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ రోజారాణి, సీహెచ్ రేణుక, ఉలమ్మ, పద్మ, లక్ష్మి, పుష్ప, సంపూర్ణ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో ఎన్ఐఓఎస్ పరీక్షకు హాజరైన అభ్యాసకులు

రాజీవ్‌గాంధీకి నివాళి



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు



నాగారంలో..

తిరుమలగిరి : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టి.రాంబాబు, పాలెపు చంద్రశేఖర్, కందుకూరి విశ్వేశ్వర్, నరేష్, రాపాక సోమేష్, కొమురమల్లు, నరేష్, నర్సింహ, కృష్ణ, సోమనర్సయ్య పాల్గొన్నారు.

నాగారం మండల పరిధిలో..

నాగారం : నాగారంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య , కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు ఆకుల



తుంగతుర్తిలో..

బుచ్చిబాబు, ముజీబ్, రాజేందర్‌రెడ్డి, నాయకులు తొడుసు లింగయ్య, దోమల వెంకన్న, చిప్పలపల్లి ఉపేందర్, అమర్, ప్రతాప్, జాన్‌వెస్లీ, వెంకన్న, రమేష్, యాదగిరి, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

కొమ్మాలలో..

అర్వపల్లి : కొమ్మాలలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దరూరి యోగానందచారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, కె. ఉదయ్, బి. ఉపేందర్, సంపత్, శ్రీనివాస్, వెంకన్న, బి. మల్లయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి మండల పరిధిలో..

తుంగతుర్తి : తుంగతుర్తిలో జరిగిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు పెద్దబోయిన అజయ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కటకం వెంకటేశ్వర్లు, కొండ రాజు, ఎల్లబోయిన రాజు, నవీన్, గంగరాజు, రాంబాబు, పరుశరాములు, మోడెం స్వామి, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

నూతనకల్ మండల పరిధిలో..

నూతనకల్ : మండల పరిధిలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, సానబోయిన శంకర్‌గౌడ్, మేడిపల్లి అశోక్, ముత్యం ప్రసాద్, కోనం హిమతేజ్, బత్తిని మురళీగౌడ్, సమ్మెట వెంకటేష్ పాల్గొన్నారు.



అర్వపల్లి : కొమ్మాలలో..

Zone Guide

టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఎన్నిక

తిరుమలగిరి : టీయూడబ్ల్యూజే మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా రమేష్, రాజు, ప్రధాన కార్యదర్శిగా నర్సింహ, సహాయ కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా ప్రభుదాస్, గౌరవ సలహాదారులుగా సీహెచ్.రాములు, మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా సురేష్, జోసఫ్, శ్యాంసన్, కృష్ణ, వెంకన్న, భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.

22 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

తుంగతుర్తి : ఈనెల 22, 23 తేదీల్లో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 14–17 సంవత్సరాలోపు బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలి

నూతనకల్ : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ అధికారులను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని వీధుల్లో బురదగుంతలు లేకుండా మొరం పోయించడంతో పాటు డ్రెయినేజీల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలన్నారు. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు మొగుళ్ల వెంకన్న, దయాకర్, ఎల్లయ్య, రాములు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మహేష్

అంశం : గణపతి ఉత్సవాలు

ఎస్ఐ, తిరుమలగిరి



తిరుమలగిరి :

ప్రశ్న : గణేష్ మండపాల ఏర్పాటుకు నిబంధనలు ఏమిటి ?

ఎస్ఐ : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల గురించి తప్పని సరిగా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. విధిగా అనుమతి తీసుకోవాలి.

ప్రశ్న : మండపాల వద్ద మైక్, డీజే అనుమతి ఉందా ?

ఎస్ఐ : డీజేకు అనుమతి లేదు. మైక్ పెట్టుకోవడానికి అనుమతి తీసుకోవాలి. భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. విద్యుత్ ఏర్పాటుకు సంబంధిత విభాగంతో అనుమతి తీసుకోవాలి.

ప్రశ్న : నిమజ్జనం సందర్భంగా మీరు చేపట్టబోయే చర్యలు ఏమిటి ?

ఎస్ఐ : నవ రాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తాం. ప్రతి మండపం వద్ద జరిగే కార్యక్రమాల వివరాలు పోలీసులకు తెలియజేయాలి.

ప్రశ్న : శాంతి భద్రతల పరి రక్షణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

ఎస్ఐ : రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేస్తున్నాం. మొబైల్ పార్టీ సిబ్బంది నిరంతరం పర్యటిస్తున్నారు. ప్రజలు చేయూతనందించి శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలి.